ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

బుధవారం | 19-02- 2025 | సంపుటి: 15 , సంచిక: 321, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada



## రోజుకో కొత్త రూపంతో

# సైబర్ నేరగాళ్ల మోసాలు

## గతేడాది దేశవ్యాప్తంగా రూ.22,812కోట్ల దోపిడీ

### సోషల్ మీడియాలో అవాస్తవాల వ్యాప్తి - అడ్డుకట్ట వేయకపోతే ఆర్థిక వ్యవస్థకూ నష్టం

### సైబర్ నేరాల కట్టడిలో రోల్ మోడల్ తెలంగాణ - సైబర్ సెక్యూరిటీ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (ప్రజాకలం ప్రతినిధి):

సైబర్ నేరాలు సమాజానికి ముప్పుగా పరిణమించాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రతి క్షణం ఎక్కడో ఒకచోట సైబర్ నేరం జరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమన్నారు. ఒకప్పుడు దొంగలు ఇంట్లోకి చొరబడి దొంగతనాలు చేసేవారని, ఇప్పుడు కంటికి కనిపించకుండా ల్యాప్‌టాపలు, సెల్‌ఫోన్లలోకి చొరబడి ఉన్నదంతా దోచుకుంటున్నారని పేర్కొన్నారు. గతేడాది దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు రూ.22,812 కోట్లు దోచుకున్నట్లుగా అంచనాలు ఉన్నాయని తెలిపారు. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్తులో పౌరులకు, ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో హెచ్ఐసీసీలో షీల్డ్-2025 పేరుతో 'బాధితులకు రక్షణ కవచంగా సైబర్ భద్రత-డిజిటల్ భవిష్యత్తు' అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహిస్తున్న సదస్సును సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. దీంతోపాటు సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేంద్రంగా కొత్తగా ఏర్పాటు చేసిన సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (సీవోసీ), సైబర్ ఫ్యూజన్ సెంటర్ (సీఎఫసీ)లను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సైబర్ నేరాల కట్టడిలో తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర పోలీసులు దేశంలోని మిగతా రాష్ట్రాల కన్నా ముందంజలో ఉన్నారని కితాబిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఇటీవల ఈ విషయాన్ని ప్రకటించిందని చెప్పారు. అయితే సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్తరకం మోసంతో ప్రజల ముందుకు వస్తున్నారని తెలిపారు. కొత్త రూపాలు సంతరించుకుంటున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు పరిమితమైన విధానాలతో కేవలం ఒక రాష్ట్రం చేసే ప్రయత్నాలు ఫలితాలను ఇవ్వవని, రాష్ట్రాలన్నీ సమన్వయంతో దేశం యూనిట్‌గా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## భూ భారతి స్ఫూర్తితోనే

# విధి విధానాలు

- తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా భూభారతి చట్టం చేశాం - విధివిధానాలపై కలెక్టర్లతో వర్క్‌షాప్
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (ప్రజాకలం ప్రతినిధి):

ప్రజాస్వామ్యయుతంగా అసెంబ్లీలో డ్రాఫ్ట్ బిల్లు పెట్టి ఆ తర్వాత మేధావులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలు సూచనలు తీసుకొని దేశానికి ఆదర్శంగా ఉండేలా భూ భారతి ఆర్వోఆర్ 2025 చట్టాన్ని తీసుకువచ్చామని అదే స్ఫూర్తితో ఈ చట్టానికి సంబంధించిన విధివిధానాలను రూపొందిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో, విస్తృత స్థాయిలో అభిప్రాయాలను సేకరించి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆలోచనలకు అనుగుణంగా భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. భూభారతి చట్టం రూపకల్పనకు ఎంత కష్టపడ్డామో ఈ చట్టానికి సంబంధించిన విధివిధానాలను తయారు చేయడానికి అదే స్థాయిలో కసరత్తు చేయాలని అధికారులను కోరారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేలా చిన్న చిన్న




తప్పులకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా విధివిధానాలను రూపొందించాలని అధికారులకు సూచించారు. భూభారతి చట్టానికి సంబంధించి విధివిధానాలను రూపొందించడంపై హైదరాబాద్ లోని ఎం.సీ.ఆర్. హెచ్.ఆర్.డి.లో కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న వర్క్ షాప్ లో మొదటి రోజు మంగళవారం నాడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## ఎస్సీ కమిషన్ గడువు

# 10 వరకు పెంపు

### సీఎంకు కృతజ్ఞతలు: మంద కృష్ణ



హైదరాబాద్, ఫిబ్రవరి 18 (ప్రజాకలం ప్రతినిధి):

ఎస్సీల వర్గీకరణకు సంబంధించి గత నవంబరులో ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మార్చి 10 వరకు కమిషన్ గడువును పెంచుతూ సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. విశ్రాంత జడ్జి షమీమ్ అక్తర్ నేతృత్వంలోని కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కమిషన్ గడువును పెంచడం ఇది రెండోసారి. గత ఏడాది నవంబరు 11న కమిషన్ ఏర్పాటవగా 2025 జనవరి 10 వరకు తొలుత గడువు ఇచ్చారు. అప్పటికి వర్గీకరణ ప్రక్రియ కొలిక్కి రాకపోవడంతో ఫిబ్రవరి 10 వరకు పొడిగించారు. అయితే ఫిబ్రవరి 2నే కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి అందించింది. తర్వాత ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టింది. ఈ నెల 10న కమిషన్ గడువు ముగియడంతో కార్యాలయాన్ని, సామగ్రిని సాధారణ పరిపాలన శాఖకు అప్పగిస్తున్నట్లు కమిషన్ అధికారులు ప్రభుత్వానికి లేఖలు రాశారు. మరోవైపు ఎస్సీల వర్గీకరణ ప్రక్రియలో లోపాలను సవరించాలంటూ మాల, మాదిగల నుంచి ప్రభుత్వానికి విజ్ఞప్తులు వస్తున్నాయి. దీనిపై మంద కృష్ణ మాదిగ సీఎం రేవంత్‌తో భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో రెండోసారి ఏకసభ్య కమిషన్ గడువును మార్చి 10 వరకు పెంచడం గమనార్హం.

**సీఎంకు కృతజ్ఞతలు: మంద కృష్ణ**

ఎస్సీలను నాలుగు గ్రూపులుగా విభజించి వర్గీకరణ అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఎస్సీల్లోని మాదిగ ఉప కులాలను గ్రూప్ 1లో, మాదిగలను గ్రూప్ 2లో, మాల ఉప కులాలను గ్రూప్ 3లో, మాలలను గ్రూప్ 4లో వేసి వర్గీకరణ అమలు చేస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. మాల దాసరులను గ్రూప్ 1లో చేర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన మంద కృష్ణ.. మాలల్లోని కొందరు స్వార్థపరులు వర్గీకరణను అడ్డుకుంటున్నారని విమర్శించారు. జస్టిస్ అక్తర్ కమిషన్ నివేదికలో లోపాలను సవరించాలంటూ తాను చేసిన విజ్ఞప్తికి స్పందించి, కమిషన్ గడువును పొడిగించినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.


## అసైన్డ్ భూములపై సబ్ రిజిస్ట్రార్‌కు

# అధికారం లేదు

- బాధ్యులపై క్రిమినల్ కేసు పెట్టండి
- రంగారెడ్డి కలెక్టర్‌కు హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (ప్రజాకలం ప్రతినిధి):

అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్ చేసే అధికారం సబ్ రిజిస్ట్రార్‌కు లేదని హైకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం వివాదంలో ఉన్న భూమిపై పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని, అసైన్డ్ భూమి అని తెలితే రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్‌తో పాటు ప్రైవేటు వ్యక్తులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని రంగారెడ్డి కలెక్టర్‌కు ఆదేశాలు జారీచేసింది. మూడునెలల్లో ఈ ప్రక్రియ పూర్తిచేయాలని స్పష్టంచేసింది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లోని సర్వే 176/23లో అంతారం లక్ష్మయ్యకు 33 గుంటల అసైన్డ్ భూమి ఉంది. వారసుల మధ్య వివాదం నేపథ్యంలో కొంతమంది వ్యవసాయేతర భూమిగా మార్చి విక్రయించారు. వివాదాస్పద భూమి అసైన్డ్ భూమి అన్న విషయాన్ని దాచిపెట్టి విక్రయించడంపై మరికొంత మంది వారసులు



హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. అక్రమంగా భూ బదిలీ చేస్తే ఆరునెలల జైలుశిక్ష లేదా 10వేల జరిమానా లేదా రెండూ విధించవచ్చని పేర్కొంది. ప్రస్తుత కేసుపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

## ఆరోగ్య శాఖకు

# నిధులు పెంచండి

- బడ్జెట్‌లో 17,448 కోట్లు కేటాయించండి
- ఆర్థిక మంత్రి భట్టిని కలిసిన మంత్రి దామోదర



హైదరాబాద్, ఫిబ్రవరి 18 (ప్రజాకలం ప్రతినిధి):

వైద్య ఆరోగ్య శాఖకు ఈసారి బడ్జెట్‌లో రూ.17,448 కోట్లు కేటాయించాలని ఆ శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ.. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను కోరారు. ఈ మేరకు మంగళవారం భట్టి విక్రమార్కను సచివాలయంలో మంత్రి దామోదర కలిశారు. కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తర్వాత గతేడాది జూలైలో బడ్జెట్ సమావేశాలు నిర్వహించారు. అందులో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను వైద్య ఆరోగ్య శాఖకు రూ. 11,468 కోట్లు కేటాయించారు. అయితే ఈసారి గత బడ్జెట్ కంటే రూ.6 వేల కోట్లు అదనంగా కావాలని వైద్య శాఖ సర్కారును కోరింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఇన్సూరెన్స్‌ను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. అలాగే వైద్య చికిత్సల సంఖ్యను పెంచడంతో పాటు ఇటీవలే చికిత్సా ప్యాకేజీల ధరలను కూడా 20-25 శాతం మేర పెంచింది. ఈ నేపథ్యంలో ఆరోగ్య పథకాల కోసం రూ.10,469 కోట్లు కేటాయించాలని వైద్యశాఖ సర్కారును కోరింది. అలాగే కొత్త వైద్య కళాశాలలు ఏర్పాటైన నేపథ్యంలో.. వాటికి అవసరమయ్యే భవనాల నిర్మాణాలు, ఇతర మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. మెడికల్ కాలేజీలకు అనుబంధంగా నర్సింగ్ కాలేజీలు కూడా ఏర్పాటు చేస్తామని సర్కారు ప్రకటించింది. దీంతో ఈసారి బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించే అవకాశం కనిపిస్తోంది ఒక్క. వైద్య విద్య సంచాలకుల పరిధికే రూ.7,433 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించినట్లు సమాచారం. అలాగే వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ విభాగానికి 4,542 కోట్లు, ప్రజారోగ్య సంచాలకుల విభాగానికి రూ.1,901 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించారు. ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్‌లో పడకుండా ఉండాలంటే ప్రతీనెలా రూ.75-100కోట్లు విడుదల చేయాలని దామోదర కోరారు.

# అయ్యప్ప భక్తులు చేసిన పాపమేంది?

### రంజాన్ భక్తులకే మినహాయింపా? - మీలో హిందువుల రక్తం ఉందా?

### ఈ ప్రభుత్వం ఉండేది ఐదారు - మాసాలే.. వచ్చేది బీజేపీ సర్కారే- కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (ప్రజాకలం ప్రతినిధి):

రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులందరికీ సాయంత్రం 4 గంటల్లోపే విధులను ముగించుకుని వెళ్లిపోవచ్చని మినహాయింపు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.. మా అయ్యప్ప, హనుమాన్, భవానీ భక్తులకు ఎందుకు ఆ వెసులుబాటు ఇవ్వడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ నిలదీశారు. వారు చేసిన పాపమేంది? అని మండిపడ్డారు. మంగళవారం మంచిర్యాలలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ.. 'అయ్యప్ప మాల వేసుకునే భక్తులు భిక్ష చేయడానికి ఎన్ని ఇబ్బందులుంటాయో అందరికీ తెలుసు. మధ్యాహ్నం భిక్ష చేయకుండా పస్తులుండి విధులకు వెళ్లాల్సిన పరిస్థితి. ఒకవేళ సమయానికి వెళ్లకపోతే సస్పెండ్ చేస్తారనే భయంతో డ్యూటీలకు పోతరు. భవానీ, హనుమాన్ భక్తులదీ అదే పరిస్థితి. కానీ రంజాన్ భక్తులకు మాత్రమే మినహాయింపు ఎట్లా ఇస్తారు?' అని ప్రశ్నించారు.



'కాంగ్రెసలో హిందువులారా.... మీలో నిజంగా హిందూ రక్తమే ప్రవహిస్తే నా ప్రశ్నకు సమాధానం చెప్పాలి' అని డిమాండ్ చేశారు. 'తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిధులివ్వడంలేదని ఆరోపణలు చేస్తున్న కాంగ్రెసకు నేను సవాల్ చేస్తున్నా... కేంద్ర నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా? ఇదే అంశాన్ని రెఫరెండంగా తీసుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లోకి రావాలని సవాల్ చేస్తున్నా. కాంగ్రెస్ ప్రభుత్వంలోని టాప్ 5లో ఉన్న వాళ్ల దోపిడీ, అవినీతికి అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. కమీషన్లకు కక్కుర్తి పడుతున్నరు. ఉద్యోగుల పీఆర్సీని అమలు చేయరు. డీఏలు ఇవ్వాలని అడిగితే పైసల్లేవంటున్నరు. ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్, గ్రాట్యుటీ పైసలు కూడా ఇయ్యకుండా సతాయిస్తున్నరు. కానీ 15 శాతం కమీషన్లు ఇస్తే మాత్రం కాంట్రాక్టర్లకు అప్పటికప్పుడు బిల్లులు క్లియర్ చేస్తున్నారు' అని సంజయ్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ దాదాగిరి మహా అంటే 5, 6 నెలలే. ఆ తరువాత అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే. మేం అధికారంలోకి రాగానే అడ్డగోలుగా వ్యవహరించే వాళ్ల సంగతి చూస్తాం' అని అన్నారు. హామీలు, గ్యారంటీలపై నిలదీస్తుంటే, కాళేశ్వరం, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్ స్కాం కేసుల్లో ఇదిగో అరెస్ట్... అదిగో అరెస్ట్ అంటూ మీడియాలో వార్తలు రాయించుకుంటూ కాలయాపన చేయడం తప్ప కాంగ్రెస్ సాధించిందేమిటని నిలదీశారు. కేవలం కాంగ్రెసను గెలిపించేందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ బరిలో దిగలేదని, మోసాల కాంగ్రెసకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు.

# గోదావరి జలాల రూ.6 వేల కోట్లు ఇవ్వండి

జంట జలాశయాలకు గోదావరి - జలాల తరలింపునకు అవసరం

పాలమూరు-రంగారెడ్డికి నీటి కేటాయింపులు చేయాలి: మంత్రి ఉత్తమ్



# సైబర్ నేరగాళ్ల మోసాలు

మొదటి పేజీ తరువాయి...

**డీప్ ఫేక్‌తో తప్పుడు ప్రచారాల వ్యాప్తి..**

సోషల్ మీడియా, డీప్ ఫేక్‌ను ఉపయోగించుకుని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, జరగని నేరాలు, దాడులు జరిగినట్లు అవాస్తవాలను వ్యాప్తి చేస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. అడ్డూ అదుపు లేకుండా జరుగుతున్న ఇలాంటి ప్రచారాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. సైబర్ నేరాలు ప్రపంచ దేశాలకే సవాలుగా మారాయని, ప్రతి క్షణం ఎక్కడో ఒకచోట సైబర్ నేరం జరుగుతుండటం ఆందోళన కలిగించే అంశమని పేర్కొన్నారు. నేరం ఎక్కడి నుంచి జరిగింది, నేరానికి పాల్పడింది ఎవరని గుర్తించి పట్టుకుని శిక్షించడంతోపాటు.. అసలు సైబర్ నేరాలు జరగకుండా అడ్డుకట్ట వేయడంపై దృష్టి సారించాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు బాధితులకు తక్షణ సహాయం కోసం 24/7 అందుబాటులో ఉండే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930ని ప్రతి ఒక్కరికీ షేర్ చేసి అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ సెక్యూరిటీ ఆవిష్కరణల్లో పెట్టుబడులు పెట్టడం, ఇంటెలిజెన్స్-షేరింగ్ ఫ్రేమ్‌వర్క్‌లను మెరుగుపరచడం, రాష్ట్రానికి సురక్షితమైన డిజిటల్ పర్యావరణ వ్యవస్థను నిర్ధారించడానికి కీలక భాగస్వామ్యాలను ఏర్పాటు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని వివరించారు. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసేందుకుగాను ఆయా రాష్ట్రాలతో సమన్వయం సాధించడానికి దేశంలో ఒక కనెక్టింగ్ బ్రిడ్జ్‌లా ఈ సదస్సు ద్వారా ప్రయత్నించడం అభినందనీయమన్నారు.

**యువ నిపుణులను ప్రోత్సహించాలి..**

యువ నిపుణులు, విద్యార్థులు సైబర్ భద్రతలో కెరీర్‌లను చేపట్టేలా ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో ఈ తరహా నేరాలను పూర్తిస్థాయిలో అడ్డుకునేందుకు అవకాశం ఉంటుందని సీఎం చెప్పారు. సైబర్ భద్రతలో తెలంగాణను దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. సైబర్ భద్రత విషయంలో ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూస్తోందన్నారు. రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధునాతన టెక్నాలజీతో పనిచేస్తోందని చెప్పారు. సైబర్ నేరగాళు దోచుకున్న మొత్తంలో రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు రూ. 350 కోట్లు ఫ్రీజ్ చేశారని, అందులో పెద్ద మొత్తాన్ని తిరిగి బాధితులకు అప్పగించారని తెలిపారు. టెక్నాలజీతో ప్రయోజనాలతోపాటు అదే స్థాయిలో ముప్పు కూడా ఉంటుందని, ఈ విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని మంత్రి సూచించారు. అన్ని రంగాలపై సైబర్ నేరగాళ్ల ప్రభావం ఉందని చెప్పారు. హోంశాఖ కార్యదర్శి రవిగుప్తా, డీజీపీ జితేందర్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, తదితరులు పాల్గొన్నారు. లెఫ్టినెంట్ జనరల్ ఎంయూ నాయర్, ట్రాయ్ మాజీ ఛైర్మన్ ఆర్ఎస్ శర్మ ఆయా అంశాల్లో కీ నోట్‌పై మాట్లాడారు. దేశవ్యాప్తంగా 14 రాష్ట్రాలకు చెందిన పోలీసు ఉన్నతాధికారులు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, ఐటీ రంగం ప్రతినిధులు, బీఎఫ్ఎస్ఐ, టెలికాం, రక్షణ మరియు ప్రజా విధాన సంస్థలు, ప్రపంచ టెక్ కంపెనీలు, స్టార్ట్‌పల నుంచి ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

**బ్రెజిల్‌తో తెలంగాణ ఒప్పందం**

వైద్యం, వ్యవసాయం, ఏఐ, ఐటీ, మైనింగ్, బయోటెక్ రంగాల్లో రాష్ట్రంలోని స్టార్ట్‌పలు తమ ఆలోచనల్ని బ్రెజిల్‌లోని గోయాస్ రాష్ట్రంలోని స్టార్ట్‌పలతో పంచుకునేందుకు ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర అవగాహన ఒప్పందం కుదిరింది. మంగళవారం హెచ్ఐసీసీలో జరిగిన సమావేశంలో సీఎం రేవంత్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఇరు రాష్ట్రాల అధికారులు ఎంవోయూ పత్రాలు మార్చుకున్నారు. ఈ కార్యక్రమంలో టీ-హబ్ ఫౌండేషన్ సుజిత్, బ్రెజిల్‌లోని గోయాస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెక్రెటరీ జోస్ ఫ్రెడెరికో లైరా నెట్టో పాల్గొన్నారు.

# ఊపందుకున్న పనులు

## అన్ని సౌకర్యాలతో హిందూ శ్మశాన వాటిక - రూ. 4 కోట్లతో నాలుగు ఎకరాల్లో నిర్మాణం

## ఒకేసారి ఎనిమిది దహన సంస్కారాలకు అవకాశం : శివరాత్రికి అందుబాటులోకి..

మంచిర్యాల : మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్మించతలపెట్టిన హిందూ శ్మశాన వాటిక పనులు వేగం పుంజుకున్నాయి. గోదావరి సమీపంలోని భూధాన్ యజ్ఞ బోర్డు భూముల్లో నాలుగెకరాల విస్తీర్ణంలో 14వ ఆర్థిక సంఘం నిధులు నాలుగు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టగా, గత అక్టోబరు 3న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు శంకుస్థాపన చేశారు. శ్మశాన వాటికకు ప్రహరీ, ఇతర నిర్మాణ పనులు జరుగుతుండగా ప్రజల సౌకర్యార్థం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయనున్నారు. శ్మశాన వాటిక నిర్మాణం పూర్తయితే ఇంతకాలం హిందూ ప్రజలు దహన సంస్కారాలకు పడుతున్న బాధలు తీరే అవకాశాలు ఉన్నాయి.



**వసతులు ఇలా....** హిందూ సాంప్రదాయం ప్రకారం దహన సంస్కారాలకు అవసరమైన అన్ని వసతులు కల్పించే విధంగా శ్మశాన వాటిక నిర్మాణాన్ని చేపట్టారు. ఒకేసారి ఎనిమిది మృతదేహాలను దహనం చేసే విధంగా ప్లాట్‌ఫాం నిర్మాణం చేపడుతున్నారు. దహన సంస్కారాల సందర్భంగా కుటుంబ సభ్యులు, ఇతర బంధువర్గం వీక్షించేందుకు ప్రత్యేకంగా గ్యాలరీ ఏర్పాటు చేయనున్నారు. మహిళలు, పురుషులకు వేర్వేరుగా బాత్రూంలు, టాయ్‌లెట్ల నిర్మాణం చేపడుతున్నారు. శ్మశాన వాటిక మధ్యలో గ్రీనరీతో కూడిన పార్క్‌ను నిర్మిస్తున్నారు. దహన సంస్కారాల సమయంలో శివనామస్మరణ కోసం శ్మశాన వాటిక ఆవరణలో 20 ఫీట్ల ఎత్తైన శివ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక ప్లాట్‌ఫాంను నిర్మిస్తున్నారు. అలాగే వాహనాల పార్కింగ్ కోసం గోదావరి రోడ్డు నుంచి 30 మీటర్ల మేర ఏర్పాట్లు చేస్తున్నారు. దహన సంస్కారాల అనంతరం స్నానాలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుండగా, గోదావరి స్నానం చేయాలన్న కుతూహలం ఉన్నవారికి నది సమీపంలోనే ఉండటంతో ఆ అవకాశం కూడా ఉండనుంది.

**కిరాయిదారులకు ప్రత్యేక వసతి...**

వివిధ ప్రాంతాల నుంచి పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చి, ఇక్కడ కిరారుకి ఉంటున్న స్థానికేతరుల కోసం శ్మశాన వాటికలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. కిరాయికి ఉండేవారి కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే మృతదేహాన్ని యజమానులు ఇంట్లోకి అనుమతించడం లేదు. దహన కార్యక్రమాల అనంతరం 11 రోజుల పాటు జరిగే కర్మలు పూర్తయ్యే వరకు కూడా వారిని యజమానులు ఇళ్లలోకి రానివ్వడం లేదు. దీంతో అంత్యక్రియలు నిర్వహించిన నాటి నుంచి కార్యక్రమాలు ముగిసే వరకు గోదావరి పరిసర ప్రాంతాల్లో ఎలాంటి సౌకర్యాలు లేనిచోట మహిళలు, పిల్లలతోపాటు ఉండాల్సి వస్తోంది. చలి, ఎండావానల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారు. కిరాయిదారుల అవస్థలను దృష్టిలో పెట్టుకుని శ్మశాన వాటిక నిర్మాణంలో వారికి ప్రత్యేక వసతులు కల్పిస్తున్నారు. వారికోసం ప్రత్యేకంగా గదుల నిర్మాణం చేపడుతున్నారు. ఆ గదుల్లో కార్యక్రమాలు పూర్తయ్యే వరకు ఉండేలా అవసరమైన మౌలిక వసతులు కూడా కల్పిస్తున్నారు. హిందూ మతస్థులు దహన సంస్కారాలు, కర్మకాండల కోసం దశాబ్దాలుగా పడుతున్న ఇబ్బందులు నూతనంగా నిర్మించబోయే స్మశాన వాటికతో తొలగిపోనున్నాయి.

**శివరాత్రికి అందుబాటులోకి...**

మహా ప్రస్థానం పేరుతో నిర్మిస్తున్న శ్మశానవాటిక నిర్మాణ పనులు శివరాత్రికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. మహాప్రస్థానం నిర్మాణ పనులు పూర్తిచేసి, మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రారంభోత్సవం చేయనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ఇప్పటికే ప్రకటించారు. శ్మశాన వాటిక నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే నిర్మాణ పనులు పూర్తిచేసేలా సంబంధిత కాంట్రాక్టర్‌పై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. దశాబ్దాల కాలంగా శ్మశానవాటిక లేక జిల్లా కేంద్రంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో శ్మశాన వాటిక కోసం చందాలు వసూలు చేసినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంతో ఎట్టకేలకు శ్మశాన వాటిక నిర్మాణ కల నెరవేరుతుండగా, త్వరలో ప్రారంభానికి సంబంధిత అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

### భూ భారతి స్ఫూర్తితోనే

# విధి విధానాలు

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ "ఎలాంటి విధి విధానాలు తయారు చేయకుండానే 2020 ఆర్వోఆర్ చట్టాన్ని ఆనాటి ప్రభుత్వం అమలులోకి తీసుకురావడంతో ఎదురైన ప్రతికూల పరిస్థితులు మన కళ్లముందే కనిపిస్తున్నాయి. ఆనాటి పాలకులు గొప్పగా చెప్పుకున్న ధరణిలో అన్ని లొసుగులు, లోపాలే. నిబంధనల రూపకల్పన లేకుండానే అమలులోకి తీసుకువచ్చిన 2020 ఆర్ఓఆర్ చట్టం వల్లే లక్షలాది మంది రైతులు రోడ్డున పడ్డారు. చట్టం తీసుకువచ్చి మూడు సంవత్సరాలు గడచినా కూడా ఆనాటి ప్రభుత్వం విధివిధానాలను రూపొందించలేదు.

సచివాలయంలో కూర్చొని రూల్స్ ఫ్రేమ్ చేయకుండా విస్తృత స్థాయిలో అధికారులు, మేధావులు, అనుభవజ్ఞుల సలహాలు సూచనలు తీసుకొని అందరి అభిప్రాయాలను క్రోడీకరించి పకడ్బందీగా భూ భారతి విధివిధానాలు తయారు చేస్తున్నాం. వీలైనంత త్వరగా భూభారతి చట్టానికి సంబంధించిన విధివిధానాలను తయారుచేసి చట్టాన్ని అమలులోకి తీసుకువస్తాం. కొత్త సమస్యలు రాకుండా ఉన్న సమస్యలు పరిష్కారం అయ్యేలా రైతులకు ప్రయోజనం కలిగేలా, అధికారులు తప్పుచేయడానికి ఆస్కారం లేకుండా విధివిధానాలను రూపొందిస్తున్నాం.

తెలంగాణలో నూతన రెవెన్యూ చట్టం భూభారతి భూ పరిపాలనలో పెను మార్పులను తీసుకురాబోతుంది.

భూ హక్కులను రక్షించడం, భూ వ్యవహారాలలో పారదర్శకత తీసుకురావడం భూ లావాదేవీలను సులభతరం చేయడం, సామాన్యులకు సైతం రెవెన్యూ సేవలను అందుబాటులోకి తీసుకురావడం ఈ చట్టం ప్రధాన లక్ష్యం.

ఈ చట్టం తరతరాల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతుంది. భవిష్యత్తులో మరింత మెరుగైన విధానాలు, సాంకేతికతను ఉపయోగించుకొని భూ పరిపాలనను మరింత సమర్ధవంతంగా కొనసాగిస్తాం

ఈ నూతన చట్టం ద్వారా భూ యాజమాన్య హక్కులనే గాకుండా వారి జీవితాలను ఆత్మగౌరవాన్ని ఆర్థిక స్వతంత్ర్యాన్ని తీసుకువస్తుంది" అని అన్నారు.

ఈ సమావేశంలో రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, సిసిఎల్ఏ పీడీ సిఎంఆర్ఓ శ్రీ మకరంద్, భూ చట్ట నిపుణులు శ్రీ భూమి సునిల్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్గిరి, వికారాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల కలెక్టర్లు వివిధ జిల్లాల ఆర్‌డిఓలు, తహసీల్దార్లు, రిటైర్డ్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# అర్థాంతరంగా నిలిచిన బయోమైనింగ్

## - చెత్త తీయకుండానే చేతులెత్తేసిన కాంట్రాక్టర్
## - ఎండకాలంలో మంటలు... చలికాలంలో పొగ
## - పొగ, గాలి కాలుష్యంతో ఇబ్బందులు



కరీంనగర్ : నగరంలోని పలు డివిజన్ల ప్రజల ఆరోగ్యానికి తీవ్ర హాని కలిగించడమే కాకుండా వాహనదారులను, నగరవాసులను డంపింగ్ యార్డు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ సమస్య నుంచి విముక్తి కలిపించేందుకు కోట్ల రూపాయలతో చేపట్టిన బయోమైనింగ్ ప్రక్రియ అర్థాంతరంగా నిలిచిపోయింది.

**2023లో ప్రారంభం...** కరీంనగర్ స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ నిధులతో డంపింగ్ యార్డులో బయోమైనింగ్ చేపట్టాలని 2023 జూన్‌లో నిర్ణయించారు. ఈ మేరకు డంపింగ్ యార్డులో పేరుకుపోయిన చెత్తను పూర్తిగా శుభ్రం చేసేందుకు ఓ కార్పొరేట్ కంపెనీకి ఏడాది గడువుతో కాంట్రాక్టు ఇచ్చారు. మొదట్లో బయోమైనింగ్ కొంత వేగంగా చేపట్టారు. అనంతరం అది నెమ్మదించింది. ఏడాదిలో చెత్త సమస్యను పూర్తిగా తొలగించాల్సిన కాంట్రాక్టర్‌కు మందకొడిగా బయోమైనింగ్ ప్రక్రియ చేపట్టడమే కాకుండా చెత్తను ఎక్కడికి తరలిస్తున్నాడో... ఎప్పటికి పూర్తి చేస్తారో చెప్పలతే. ఆరు నెలల క్రితం బయోమైనింగ్‌ను పూర్తిగా నిలిపివేశాడు. మైనింగ్‌లో వెలువడిన చెత్తను కూడా తరలించకుండా చేతులెత్తేశాడు. తనకు పార్ట్‌పేమెంట్‌గా డబ్బులు ఇస్తే తప్ప పనులు చేయనంటూ మొండికేశాడు. దీంతో డంపింగ్ యార్డు సమస్య మొదటికొచ్చింది. చెత్తను తొలగిస్తే తప్ప డబ్బులివ్వబోమని నగరపాలక సంస్థ అధికారులు ఆయనకు నోటీసులు ఇచ్చినా స్పందన లేక పోవడంతో బయోమైనింగ్ ఇక ముందుకు సాగే అవకాశం కనిపించడం లేదు. ఇప్పటి వరకు దాదాపు రెండు కోట్లు ఖర్చు చేశారు. అయినూ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది.

**నిధులు కేటాయిస్తామని కేంద్ర మంత్రి హామీ...** ఇటీవల కరీంనగర్‌కు వచ్చిన కేంద్రపట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్‌లాల్‌కట్టర్ డంపింగ్ యార్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని, అందుకు అవసరమయ్యే నిధులను కేటాయిస్తామని ప్రకటిం చారు. కేంద్రం చొరవ చూపి శాశ్వత చర్యలు చేపట్టే వరకు ఇక డంపింగ్ యార్డు సమస్య తీరేలా లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ చాహత్‌బాజ్‌పాయ్ డంపింగ్‌యార్డుకు చెత్తను తగ్గించి రెడ్యూస్, రీయూజ్, రీసర్కిల్ (ఆర్ఆర్ఆర్) విధానాన్ని అమలు చేయాలని సూచిస్తున్నా ఇంకా చెత్తను యార్డుకు తరలిస్తూనే ఉన్నారు. చెత్తను తగ్గించి, ఉన్న చెత్తను తొలగించాలని నగరవాసులు కోరుతున్నారు.

**నరకం చూపిస్తున్న డంపింగ్‌యార్డు...** నగరంలో నిత్యం టన్నుల కొద్ది వెలువడుతున్న చెత్తను ఎక్కడ వేయాలనే ప్రశ్న కొన్నేళ్లుగా వెంటాడుతోంది. ప్రత్యామ్నాయం లేక దశాబ్ద కాలం క్రితం నాటి డంపింగ్‌యార్డుకు తీసుకొచ్చి పడేస్తున్నారు. ఎండాకాలం వచ్చిందంటే చాలు చెత్తగుట్ట అంటుకొని మంటలు వ్యాప్తి చెందుతున్నాయి. అధికారులు హడావుడిగా అక్కడికి వెళ్లి మంటలు ఆర్పుతారు. మంటలతోపాటు దట్టమైన పొగ వ్యాపిస్తుండటంతో ఆ ప్రాంత వాసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఏడాదిలో వర్షాకాలం ఒకటిరెండు నెలలు మినహా మిగిలిన 10 నెలలు డంపింగ్ యార్డు నుంచి మంటలు, పొగ వ్యాపించడం కొనసాగుతూనే ఉంది. దీంతో బైపాస్ రోడ్డుపై వెళ్లే వాహనాదారులు, సమీపంలో ఉన్న కాలనీ వాసులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. పొగ, గాలి కాలుష్యంతోపాటు, దుర్వాసన భరించలేక అనారోగ్యాలకు గురవుతున్నారు. పొగ కారణంగా చెత్త తీసుకొచ్చే వాహనాలు డంపింగ్ యార్డు లోపలికి వెళ్లడం కష్టంగా మారుతోంది. గత వేసవి కాలంలో రెండు సార్లు డంపింగ్‌యార్డులో పెద్ద ఎత్తున మంటలు వ్యాప్తిచెందడంతో ఫైరింజన్లు, వాటర్ ట్యాంకర్లు, జెట్టింగ్ మిషన్ల ద్వారా మంటలను ఆర్పారు.

**రోజుకు 135 మెట్రిక్ టన్నుల చెత్త సేకరణ :**

నగరంలోని 86,400లకుపైగా ఉన్న కుటుంబాల నుంచి రోజుకు 135 నుంచి 155 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరిస్తున్నారు. దీంతో ప్రతిరోజు వస్తున్న చెత్తతో డంపింగ్‌యార్డులో దాదాపు 260 నుంచి 275 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయి గుట్టగా ఏర్పడింది. నగరంలో ఒకటే డంపింగ్ యార్డు ఉండడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గతంలో కరీంనగర్ రూరల్ మండలం ముగ్దుంపూర్ గ్రామశివారులో డంపింగ్‌యార్డు కోసం ఆనాటి కలెక్టర్ స్థలం కేటాయించారు. అక్కడ డంపింగ్‌యార్డు ఏర్పాటుకు నగరపాలక సంస్థ చర్యలు చేపట్టింది. ఆ సమయంలో గ్రామస్తులు తీవ్ర అభ్యంతరం చెప్పారు. నగరంలో నుంచి చెత్తను తీసుకువచ్చి తమ గ్రామ సమీపంలో వేస్తే ఊరుకోబోమని పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. దీంతో అక్కడికి డంపింగ్ యార్డు తరలింపు చర్యలను విరమించుకున్నారు.


# గోదావరి జలాల

# రూ.6 వేల కోట్లు ఇవ్వండి

## జంట జలాశయాలకు గోదావరి - జలాల తరలింపునకు అవసరం

## పాలమూరు-రంగారెడ్డికి నీటి కేటాయింపులు చేయాలి : మంత్రి ఉత్తమ్


హైదరాబాద్, ఫిబ్రవరి 18: గోదావరి జలాలను ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ రిజర్వాయర్లకు తరలించే పథకానికి రూ.6వేల కోట్ల సాయం అందించాలని, దీనికి అదనంగా మూసీ నది వెంట ట్రంక్ అండ్ ఇంటర్‌సెప్టార్ నెట్‌వర్క్ కోసం మరో రూ.4 వేల కోట్ల సహాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి కోరారు. గోదావరి జలాలతో హైదరాబాద్ తాగునీటి అవసరాలు తీరుతాయన్నారు. ఫలితంగా మూసీ పునరుజ్జీవన పథకానికి కూడా మేలు జరుగుతుందన్నారు. మంగళవారం రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అన్ని రాష్ట్రాల నీటిపారుదల శాఖ మంత్రుల రెండు రోజుల సదస్సులో ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి నీటి కేటాయింపులు చేయాలని, సమ్మక్కసాగర్, సీతారామ ఎత్తిపోతల పథకం/సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు తక్కువ వడ్డీతో దీర్ఘకాలిక రుణాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. కృష్ణా జలాల వివాదంలో కేంద్రం తక్షణమే జోక్యం చేసుకొని, తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని సరిచేయాలని కోరారు. శ్రీశైలం ప్రాజెక్టుతోపాటు నాగార్జునసాగర్ కుడికాలువ నుంచి ఏపీ కృష్ణా జలాలను అక్రమంగా తరలిస్తోందని చెప్పారు. సాగర్, శ్రీశైలం నుంచి తరలించే ప్రతి నీటి చుక్కను లెక్కించడానికి వీలుగా టెలిమెట్రీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



జస్టిస్ బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ (కృష్ణా ట్రైబ్యునల్-2)లో తెలంగాణకు కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా దక్కడానికి చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల్లో పూడికతీతకు అయ్యే వ్యయాన్ని కేంద్రం భరించాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎస్ఏ) నిపుణుల కమిటీ నివేదికను సత్వరం అందించాలని కేంద్రాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్రంలో వివిధ జలాశయాల్లో పూడికతీత పాలసీని అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో మూసీ నది పునరుజ్జీవన పథకానికి కేంద్రప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆర్థిక సాయం అందించాలని కోరారు.

# మండలానికో నమూనా ఇందిరమ్మ ఇల్లు

పెద్దపల్లి : పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కలను నెరవేర్చేం దుకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతీ మండలానికి ఒక ఇంటి నమూనా నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టింది. వీటిని 42 రోజుల్లో పూర్తి చేయనున్నారు. జిల్లాలోని 14 మండలాల్లో నమూనా ఇళ్ల నిర్మాణాలు మొదలయ్యాయి. 2024-25 ఆర్థిక సంవత్స రానికి ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు కేటాయించిన విషయం తెలిసిందే. ఆ మేరకు ప్రజాపాలన గ్రామ, పట్టణ సభల్లో దరఖాస్తులను స్వీకరించి అర్హులను గుర్తించారు. గత నెల 26న మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసి అక్కడ పూర్తి స్థాయిలో అర్హులందరికీ 1700 ఇళ్లు మంజూరు చేశారు. త్వరలోనే ఆ ఇళ్ల నిర్మాణాలను ఆరంభించనున్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ప్రతీకగా రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వం జిల్లాలో ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని చేపట్టింది. ప్రభుత్వం నిర్ధారించిన ఇందిరమ్మ ఇంటి నమూనా ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యే లబ్ధిదారులు తమ ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఇప్పటికే జిల్లాలోని అన్ని మండలాల్లోని మండల పరిషత్ కార్యాలయాల ఆవరణలో గల ప్రభుత్వ ఖాళీ స్థలంలో నమూనా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గృహ నిర్మాణ శాఖ అధికారులు చేపట్టారు. ఈ నమూనా ఇళ్లకు ఒక్కో దానికి 5 లక్షల రూపాయలు కేటాయించారు. ఇందిరమ్మ ఇంటి నమూనాను చూసి ఆయా మండలాల్లోని వివిధ గ్రామాలకు మంజూరు కానున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నమూనా ప్రకారం ఇళ్లను నిర్మించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా ఆయా మండలాల మండల పరిషత్ కార్యాలయాల ఆవరణలో ప్రభుత్వ స్థలాల్లో ఈ నమూనా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపడుతున్నారు.



**42 రోజుల్లో పూర్తి చేసేందుకు అధికారుల చర్యలు**

నమూనా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు 42 రోజుల్లో పూర్తి చేసేందుకు సంబంధిత గృహ నిర్మాణ శాఖ అధికార యంత్రాంగం చర్యలు చేపడుతోంది. ప్రభుత్వం అందజేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నమూనా ప్రకారం ఆయా మండలాల్లో గృహ నిర్మాణ శాఖ అధికారుల సమక్ష్యంలో ఆయా మండల స్థాయి అధికారులు నమూనా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి మార్కింగ్ చేసి పనులు ఆరంభించారు. జిల్లాలో నమూనా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా జరిపి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించడంతో జిల్లా గృహ నిర్మాణశాఖ అధికారులు ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నారు. సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్ మండ లాల్లో శరవేగంగా జరుగుతున్నాయి. స్లాబ్ లెవెల్ వరకు పూర్తయ్యాయి. ఈ నిర్మాణాలను మండల పరిషత్ అధికారులతోపాటు హౌసింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. హౌసింగ్ పీడీ రాజేశ్వర్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ఇందిరమ్మ నమూనా ఇళ్ల నిర్మాణాలను 42 రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఇప్పటి వరకు లబ్ధిదారులకు మంజూరు చేసిన ఇళ్ల పనులను ఆరంభిస్తామని అన్నారు.

# గెలుపోటములకు అలవాటుపడితేనే ఉన్నత శిఖరాలకు !

## - మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పోరేషన్ చైర్మన్ , కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్

కరీంనగర్ ఫిబ్రవరి 2
(ప్రజా కలం ప్రతినిధి)

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మన్నంపల్లి గ్రామంలోని క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో పాల్గొన్న మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పోరేషన్ చైర్మన్ , కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ గారు . ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... క్రీడలు ఆడడం వల్ల శారీరక, మానసిక ధృడత్వం కలుగుతుందన్నారు. అలాగే ఈ క్రీడలు ఆడటం వల్ల శారీరక ధృడత్వం పెరిగి క్రీడా నైపుణ్యం, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగవుతాయని సూచించారు. ఆటల పోటీలు అంటేనే ఒకరు గెలుపు, ఒకరు ఓటమి అని, గెలుపు ఓటములు సహజమేనని అన్నారు .ఓటమి చెందిన వారు మళ్లీ నిర్వహించే ఆటలపోటీలలో ఎలా గెలవాలి అనే ప్రణాళిక మాత్రమే సిద్ధం చేసుకోవాలని సూచించారు.




గెలుపు ఓటములు అన్నిరంగాల్లో ఉంటాయని, ఓటమికి కుంగిపోవద్దని, గెలుపుకు పొంగిపోవద్దని కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట?భద్రుల నియోజకవర్గ అభ్యర్థి రవీందర్‌సింగ్ అన్నారు.

ఓటమి నుంచి పాఠం నేర్చుకుని గెలుపుకు బాటలు వేసుకోవాలని పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో పొన్నం చంద్రయ్య గౌడ్ స్మారకార్థం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తాజా మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మన్ , కరీంనగర్ మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ అంటే చాలా క్రేజీ ఉన్న ఆట అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనడం ద్వారా మన ఆలోచన విధానాన్ని మన శారీరక దృఢత్వాన్ని మెరుగు పరుచుకున్న క్రీడల ద్వారా మనం ఏదైనా సాధించవచ్చని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఆడిన క్రీడాకారుల్లో ప్రతిభ ఉన్న వారు జిల్లా స్థాయిలో రంజిస్థాయిలో జాతీయస్థాయిలో ఆడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. క్రీడలను స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, ప్రభుత్వాలు, క్రీడా క్లబ్బులు ప్రోత్సహిస్తే మంచి క్రీడాకారులు దొరికే అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం టోర్నీకి సహకరించిన నిర్వాహకులు, గ్రామస్తులు, ఆయా గ్రామాల నుంచి వచ్చిన టీం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.విజేత జట్టుకు రూ.20 వేలన నగదు, ట్రోఫీ అందించామన్నారు. టోర్నీలో 40 జట్లు పాల్గొన్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో మున్ననూరు గోవింద ‸రావు, గుంజపడుగు హరిప్రసాద్, భారత్ కుమార్ శర్మ,, నార్ల అశోక్, గుంటి కిష్టయ్య, బీనపల్లి శ్రీనివాస్,గుర్రం జగదీష్, కొలిపాక కిరణ్, గుంటి వెంకటేష్, కామెర సంపత్, సూదగోని శ్రావణ్, పార్మంది సంపత్, సుదగొని సదయ్య, దరిపల్లి వేణుకుమార్, ఆర్గనైజర్లు పైడిపాల సంజయ్, గుంటీ రాజు, బోయినీ శ్రీకాంత్, ఆశోద సాగర్, కొలిపాక చింటు, బీనపల్లి అజయ్, అక్కపల్లి అనీల్,శ్యామ్ సుందర్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ శాఖ అధ్యక్షునిగా గుర్రాల కనకరాజు

తుర్కపల్లి, ఫిబ్రవరి 18(ప్రజాకలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడిగా గుర్రాల కనకరాజును నియమించారు. ఈ ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు,మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, ఓ బి సి జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య ,బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్, మండల యూత్ అధ్యక్షుడు వల్లపు రమేష్, మాజీ సర్పంచ్ ఏలగల వెంకటేశ్వర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటు గద్దెను నిర్మించాలి

తుర్కపల్లి, ఫిబ్రవరి 18(ప్రజా కలం ప్రతినిధి)

శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం నిర్మించిన గద్దెను అధికారులు తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో బిజెపి, విహెచ్పి, కొండాపూర్ గ్రామస్తులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. వెంటనే అక్కడికి యాదగిరిగుట్ట ఏసిపి రమేష్ కుమార్, యాదగిరిగుట్ట సీఐ కొండలరావు, తుర్కపల్లి ఎస్సై తక్యుద్దీన్, బొమ్మలరామారం ఎస్సై శ్రీశైలం యాదవ్, రాజపేట ఎస్సై అనిల్ కుమార్ తో




సహా 50 మంది పోలీసులు రంగ ప్రవేశం చేసి ధర్నా నివారింపజేశారు. అనంతరం తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా లో బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 రోజుల నుండి కొండాపూర్ గ్రామంలో గ్రామస్తులు చందాలు వేసుకొని శివాజీ విగ్రహ ఏర్పాటు కోసం గద్దెను నిర్మించుకోవడం జరిగిందని అన్నారు. అట్టి గద్దెను సోమవారం రాత్రి రెవెన్యూ, పోలీసు అధికారులు తొలగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. అట్టి గద్దెను మరల అధికారులు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నట్లు అన్నారు. లేని పక్షంలో తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి, నాయకులు మేకల శ్రీనివాస్, కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, డొంకన రాజు గౌడ్, విహెచ్పి మండల అధ్యక్షుడు ఇమ్మడి సంతోష్ కుమార్ ,ఆకుల సైదులు, కందుకూరి చిన్న చలమయ్య, సందీప్ చారి ,బానోతు నరేందర్ నాయక్, ఆకుల శ్రీనివాస్, ఆకుల రమేష్, డొంకెన్ వంశీ, ఎలగల భాను, భానోతు రమేష్, కొండాపురం గోనె కృష్ణమూర్తి, సింగం వెంకటేశం, ధర్మారం యాదయ్య, మర్కుక్ మండల్ బిజెపి ఉపాధ్యక్షుడు అప్పల మల్లేష్, కాసిరెడ్డి పల్లి ఉపసర్పంచ్ బట్టు శ్రీనివాస్, గోనె విజయ్, కొన్నే కరుణాకర్, లింగాల సత్యం, డొంకెని ప్రభాకర్ ,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# వ్యక్తి ని చంపిన కేసు లో నిందితులకు జీవితఖైదు శిక్ష

## ఎస్సీ, ఎస్టీల మీద నేరాలకు పాల్పడే వారి మీద కఠిన చర్యలు :సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

అడ్డగూడూర్ ఫిబ్రవరి 18
(ప్రజా కలం ప్రతినిధి)

అడ్డగూడూరు మండల పరిధిలోని ఆజీంపేట గ్రామంలో పాత కక్షలతో ఒక వ్యక్తిని చంపిన సంఘటన %=Cr.NO%= 76/2017 కేసులో 17 మంది నిందితులకు నల్గొండలోని ఎస్సీ ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు మంగళవారం నాడు జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది. కొందరు ఆవేశపరుల కుల అహంకారం, పాత కక్షలు, తాత్కాలిక ఉద్రేకం అన్నీ కలిసి ఒక వ్యక్తి మరణానికి కారణమైన సంఘటన అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆజీంపేట గ్రామంలో 2017 సంవత్సరంలో జరిగింది.

ఈ కేసులో వివరాలను పరిశీలిస్తే ఈ సంఘటనలో మృతుడు బట్ట లింగయ్య గతంలో అదే గ్రామానికి చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తి మరణానికి కారణమయ్యి బెయిలు మీద బయటకు రావడం జరిగింది. ఆ పగను మనసులో ఉంచుకున్న అతని కుటుంబ సభ్యులు మరియు తోటి కులస్తులు దసరా పండుగ సందర్భంగా జరిగే ఉత్సవాల్లో మృతుడు బట్ట లింగయ్య కుటుంబంతో సహా పాల్గొనడానికి వెళ్తున్న క్రమంలో గతంలో తన వల్ల చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులకు ఎదురుకాగా వారు క్షణికావేశంతో ఉద్రేకానికి లోనై, దుర్భాషలాడుతూ విచక్షణ రహితంగా, సామూహికంగా భౌతిక దాడికి



పాల్పడడం మూలంగా తీవ్ర గాయాల పాలై మృతి చెందడం జరిగింది. ఈ ఉద్రిక్త ఘటన గురించి సమాచారం అందిన తక్షణమే రంగంలోకి దిగిన అడ్డగూడూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు U/S,147, 302, 323 504 R/W 149 &109 IPC & సెక్షన్ 3(1)(r)(s),3(2)(va) ఎస్సీ ఎస్టీ చట్టం, మరియు అడ్డగూడూరు స్టేషన్ SC No 45/2018 ప్రకారం కేసు నమోదు చేసిన అనంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కేసు విచారణ ప్రారంభం అయింది. ప్రస్తుతం ఖమ్మం జిల్లా ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శ్రీ ఎస్.రమేష్ గారు అప్పుడు ఎసిపి హోదాలో ఈ కేసు విచారణను నిష్పక్షపాతంగా వేగవంతంగా నిర్వర్తించి, పక్కా సాక్ష్యాధారాలను సేకరించి కోర్టు ముందు ఉంచడం జరిగింది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి అఖిల గారు వాదనలు వినిపించారు.


సాక్ష్యాదారాల పరిశీలన అనంతరం నల్గొండలోని ఎస్సీ ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు ఈ కేసులో 17 మంది నిందితులు ఒక్కొక్కరికి జీవిత ఖైదు శిక్ష మరియు రూ.6000/– జరిమానా విధించింది. ఈ కేసులో శిక్ష విధించబడ్డ నిందితులు: A1)పండుగ రామస్వామి s/o రాజముల్లు వయస్సు:21, వృత్తి: విద్యార్థి, కులం: యాదవ్, A2)పండుగ సాయిలు S/o రామస్వామి, వయస్సు: 40 సం,, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం రాములు, 5 సం,: పాండుగ రాములు, 5 సం, కులం: యాదవ్ A4)పండుగ మల్లేష్ s/o చిన్న రాములు వయస్సు: 25 సం, కులం: యాదవ్ వృత్తి: విద్యార్థి, A5)బండగొర్ల వలరాజు S/o రామచంద్ర, వయస్సు:35 సం,, కులం:యాదవ్, వృత్తి: వ్యవసాయం,A6) పండుగ యాదయ్య s/o వీరమల్లు, వయస్సు: 42 సం, వృత్తి: వ్యవసాయం, కులం: యాదవ్, A7)జక్కుల రమేష్/ బిక్షం, వయస్సు:25 సం,, కులం:యాదవ్, వృత్తి:విద్యార్థి A9) 0 విద్యార్థి, A11) పండుగ నర్సాయిష్ s/o రామస్వామి, వయస్సు: 50 సం, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం, A12) పండుగ సత్యనారాయణ s/o పిచ్చయా, వయస్సు: 30 సం, కులం: యాదవ్ వృత్తి: వ్యవసాయం, A13) బండగొర్ల నాగమ్మ w/o వల్రాజు, వయస్సు: 30 ఏళ్ల కులం : యాదవ్ వృత్తి: వ్యవసాయం, A14) పండుగ శ్రీను / పెద్ద పిచ్చయ్య, వయస్సు: 30 సం, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం, A15) పనగ మల్లయ్య s/o పెద్ద పిచ్చయ్య వయస్సు: 40 సం,, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం, A16) పండుగ లింగయ్య s/o పెద్ద పిచ్చయ్య, వయస్సు: 35 సం,, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం, A17) జక్కుల లచ్చయ్య, s/o బక్కయ్య, వయస్సు: 38 సం,, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం A18) పోలబోయిన లింగయ్య s/o ఐలయ్య, వయస్సు: 40 సం,, కులం:యాదవ్, వృత్తి:సర్పంచ్ R/o: ఆజీంపేట(V) గ్రామం, అడ్డగూడూరు (m). A8) జక్కుల.బిక్షమయ్య s/o బక్కయ్య, వయస్సు: 45 సం, ఈ కేసు విచారణలో ఉండగా మరణించడం జరిగింది.

తాత్కాలిక ఆవేశంలో విచక్షణను మరిచి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడేవారు తగిన శిక్షను అనుభవించాల్సి వస్తుందని, తమ చక్కటి భవిష్యత్తును కోల్పోయి జైలు జీవితం గడపాల్సి వస్తుందని కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ పేర్కొన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ వ్యక్తులు తాత్కాలిక ఆవేశాలకు లోనుకాకూడదని, కులతత్వాన్ని విడనాడాలని, చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని సూచించారు. ఎస్సీ ఎస్టీ చట్టాన్ని పూర్తిస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి రాచకొండ పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, నేరస్తులకు చట్ట ప్రకారం శిక్షలు విధించేలా చేస్తున్నామని, బాధితులకు తగిన న్యాయం అందించడానికి నిష్పాక్షిక మరియు వేగవంత విచారణ విధానాలను అనుసరిస్తున్నామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ చట్టం అమలుకు మరియు మహిళల పట్ల జరిగే నేరాల అదుపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

## బీజేపీ ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ఇన్చార్జ్ హైమారెడ్డి నేతృత్వంలో...

### - భిక్కనూర్ లో ఎన్నికల ప్రచారం...

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 18 ప్రజా కలం ప్రతినిధి : కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ హైమారెడ్డి నేతృత్వంలో మంగళవారం మండలంలోని భిక్కనూరు గ్రామంలో బిజెపి నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రాడ్యుయేట్ ఓటర్లను కలుస్తూ బిజెపి అభ్యర్థి చిన్న మైల్ అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు. బిజెపికి ఎందుకు ఓటు వేయాలో కూడా ఆమె వారికి వివరించారు. చాలామంది నూతన ఓటర్లు ఉండడంతో అలాగే ఓటు వేయాల్సిన విధానాన్ని కూడా విపులంగా పట్టభద్రులకు వివరించి చెప్పారు. అనంతరం ఆమె మండలంలోని కొక్కొండ గ్రామంలో కూడా పట్టభద్రులను కలిసి బిజెపి అభ్యర్థి అంజిరెడ్డికి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే , స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడికి ఘన సన్మానం







ఎల్లారెడ్డి ఫిబ్రవరి 18 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన మర్రి బాల కిషన్ ఇటీవల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మిత్రమండలి సభ్యులు పూలమాల శాలువాలతో అయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మిత్ర మండలి సభ్యులు మాట్లాడుతూ తమ స్నేహితుడైన మర్రి బాలకిషన్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. అనంతరం మాట్లాడిన బాలకిషన్ తనను సన్మానించిన స్నేహితులంద రికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్రి సత్యం, సోమయాజుల రాజ్ కుమార్, నునుగొండ మూర్తి, గోపాల్ గౌడ్, బత్తిని దేవేందర్, బిజెపి పట్టణ అధ్యక్షులు రాజేష్, నాయకులు సతీష్, మండల ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే, బీజేవైఎం పట్టణాధ్యక్షుడు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో గల్లంతైన రెండవ యువకుడు మృతదేహం లభ్యం

శామీర్ పేట / ఫిబ్రవరి 18 ( ప్రజా కలం ప్రతినిధి ) :

గండి చిత్తరమ్మ చెరువులో గల్లంతయిన రెండవ యువకుడి మృతదేహం లభించింది. శామీర్ పేట మండలం పొన్నాల గ్రామ పరిధిలోని శ్రీ గండి చిత్తారమ్మ చెరువులో యువకులు గల్లంతైన సంగతి పాఠకులకు విధితమే. మంగళవారం ఉదయం రెండవ యువకుడు పాలసంతల బాలు మృతదేహం చెరువులో తేలగా పోలీసులు బయటకు తీశారు. మృతదేహానికి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్నీ కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

**టెండరు ప్రకటన**

దిగువ పనుల కోసం సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్/నాందేడ్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, నాందేడ్ వారు 10-03-2025న 15.00 గంటల వరకు ఇ-టెండరింగ్ ద్వారా బహిరంగ టెండర్లు కోరుతున్నారు.

1. **టెండరు నం.** N-SG-36-2024-25-TR-43 తేది: 14-02-2025. **పని పేరు:** మన్మాడ్-ముద్ఖేడ్ - (UP, DN & SL)-TRR (P)-45.78 Tkm (130 Kmph)కు సంబంధించి S&T పనులు. **సుమారు విలువ** (రూ.) 1,03,44,586/-, **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్** (రూ): 2,01,700/-, **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **టెండర్ ఫారం ధర:** లేదు
2. **టెండరు నం.** N-SG-36-2024-25-TR-44 తేది:14-02-2025. **పని పేరు:** మన్మాడ్-ముద్ఖేడ్- (SL)-TRR (P)-49.304 Tkm (130 Kmph)కు సంబంధించి S&T పనులు. **సుమారు విలువ** (రూ.) 1,04,60,825/-, **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్** (రూ): 2,02,300/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **టెండర్ ఫారం ధర:** లేదు
3. **టెండరు నం.** N-SG-36-2024-25-INT-45 తేది:14-02-2025. **పని పేరు:** నాందేడ్ డివిజన్‌లోని LSR-POZ స్టేషన్ల మధ్య, BMF-MRV , LC-37 మధ్య, BDU- జాల్నా LC 168 మధ్య LC నం. 72 యొక్క ప్రతిపాదిత ఇంటర్‌లాకింగ్. **సుమారు విలువ** (రూ.) 1,64,33,726/-, **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్** (రూ): 2,32,200/- **పూర్తి చేయు కాలం:** 12 నెలలు, **టెండర్ ఫారం ధర:** లేదు.
4. **టెండరు నం.** N-SG-36-2024-25-UFSBI-46 తేది:14-02-2025. **పని పేరు:** 24 నెలల కాల వ్యవధి కోసం నాందేడ్ డివిజన్‌లో 23 బ్లాక్ సెక్షన్ వద్ద M/s. Webfil make యొక్క యూనివర్సల్ ఫెయిల్ సేఫ్ బ్లాక్ ఇన్స్ట్రుమెంట్ (UFSBI) కార్డ్ కొరకు వార్షిక మరమ్మతు కాంట్రాక్ట్ (ARC). **సుమారు విలువ** (రూ.) 35,45,107/-, **బిడ్ సెక్యూరిటీ డిపాజిట్** (రూ): 70,900/- **పూర్తి చేయు కాలం:**24 నెలలు, **టెండర్ ఫారం ధర:** లేదు.

పై టెండర్ 10-03-2025న 15.00 గంటలకు ముగించబడును.

సీనియర్ డివిజినల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, నాందేడ్
A0229

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

ప్రజాకలం

బుధవారం, ఫిబ్రవరి 19, 2025

# ప్రజాగ్రహానికి గురికాక తప్పదు

హైదరాబాద్‌లోని ప్రగతి భవన్, విశాఖపట్నంలోని రుషికొండ ప్యాలస్, ఢిల్లీలోని శీష్ మహల్... ఈ మూడు భవనాలూ ఇటీవల దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచాయి. ప్రగతి భవన్‌ను తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, రుషికొండ ప్యాలస్‌ను ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్‌రెడ్డి వారి హయాంలో నిర్మించగా, శీష్ మహల్ ఆధునీకరణకు ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తన హయాంలో శ్రీకారం చుట్టారు. అత్యాధునిక వసతులతో కూడిన ఈ మూడు భవనాలు ఎంత ప్రాచుర్యం పొందాయో, అంతకు రెట్టింపుస్థాయిలో విమర్శలపాలయ్యాయి. వీరు ముగ్గురూ మాజీలు కావడంలో వాటి పాత్ర కాదనలేనిది. హైదరాబాద్ నడిబొడ్డులో ఉన్న ఐఏఎస్, ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారుల నివాస గృహాలను నేలమట్టం చేసి అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యాధునిక సౌకర్యాలతో ప్రగతిభవన్‌ను నిర్మించారు. దానిని ముఖ్యమంత్రి అధికారిక నివాసగృహంగా, సీఎం క్యాంప్ ఆఫీసుగా ప్రకటించి అక్కడినుంచే పాలనా వ్యవహారాలు చూసుకున్నారు. ఆ కాలంలో కేసీఆర్ రాష్ట్ర సచివాలయానికి వెళ్ళిన దాఖలాలు లేవు. ప్రగతిభవన్‌లోకి కేవలం ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు, ప్రముఖులకు మాత్రమే ప్రవేశం ఉండేది. సామాన్య ప్రజలకు, కేసీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడినవారికి ప్రవేశం లేకపోవడం ఆయన నియంతృత్వ పోకడలకు నిదర్శనమని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ఉధృతంగా ప్రచారం చేసింది. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ గడీ గోడలు బద్దలు కొట్టి, సామాన్య ప్రజలకు ప్రవేశం కల్పిస్తామని ప్రకటించింది. అధికారంలోకి రాగానే ప్రగతిభవన్‌ను ప్రజాభవన్‌గా మార్చి గేట్లు తొలగించారు, అందులో ప్రజావాణి కార్యాలయాన్ని నెలకొల్పారు. అరవింద్ కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీలోని ఫ్లాగ్ స్టాఫ్ రోడ్డు, సివిల్ లైన్స్‌లో ఉన్న ఆరో నెంబరు బంగ్లాను తన అధికారిక నివాసంగా ఉపయోగించారు. ఆ సమయంలో ఆ బంగ్లాను అత్యాధునిక వసతులతో కేజ్రీవాల్ ఆధునీకరించారు. దీనికి సుమారు రూ.80కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ పరిణామమే కేజ్రీవాల్ పాలిట శాపంగా మారింది. సకల సౌకర్యాలతో ఆధునీకరించిన ఈ బంగ్లాను అయిదు నక్షత్రాల వసతులతో కూడిన అద్దాలమేడ (శీష్ మహల్)గా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణిస్తూ కేజ్రీవాల్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు. లిక్కర్ స్కామ్ కూడా దీనికి తోడవటంతో బీజేపీ ధాటికి ఆప్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. పర్యవసానంగా ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీతో పాటూ స్వయంగా దాని అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఓటమి పొందారు. ఆప్ అధికారాన్ని కోల్పోయాక కేజ్రీవాల్ కోట్లాది రూపాయలు వెచ్చించి ఆధునీకరించిన శీష్ మహల్‌పై తలెత్తిన వివాదాల నేపథ్యంలో కొత్త ప్రభుత్వం కూడా దానిని ఉపయోగించుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఇక, ఆంధ్రప్రదేశ్‌లో రుషికొండ ప్యాలస్ నిర్మాణాలపై అనేక విమర్శలు వెల్లువెత్తినా జగన్ వాటిని బేఖాతరు చేశారు, తాను కోరుకున్నట్టుగా దానిని పూర్తి చేశారు. ఆ ప్యాలస్ ఫోటోలు బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. జగన్ ఓటమి పాలై కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలుగుదేశం నేతలు ఆ భవనాల ఫోటోలు బయటపెట్టారు. ఆ విలాసాల్ని చూసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలతో పాటు యావత్ దేశ ప్రజలు బిత్తరపోయారు. రుషికొండపై ఆ రాజసౌధాల నిర్మాణానికి రూ.500కోట్లకు పైగా జగన్ ఖర్చు చేసినట్లు విపక్ష పార్టీలు చెపుతున్నాయి. ఈ భవనాల నిర్మాణంలో జాతీయ పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల పరిరక్షణ సంస్థ నియమాలను జగన్ ప్రభుత్వం ఉల్లంఘించింది. వైసీపీ వర్గాలు కాదంటున్నప్పటికీ ముఖ్యమంత్రి అధికారిక నివాసం, క్యాంప్ ఆఫీసు కోసమే రుషికొండపై ఈ ఇంద్రభవనాలను నిర్మించినట్లు ప్రజలు బలంగా విశ్వసించారు. జగన్ రాజకీయాలలో ఉన్నంత వరకు రుషికొండ ప్యాలస్ నిర్మాణాలు విపక్ష పార్టీలకు రాజకీయ విమర్శనాస్త్రాలుగా ఉపయోగపడతాయి. వందల కోట్ల రూపాయలతో నిర్మించిన ఆ ప్రభుత్వ భవనాలు ఇప్పుడు నిరుపయోగంగా ఉన్నాయి. వాటిని ఎలా ఉపయోగించుకోవాలో ప్రస్తుత ప్రభుత్వ పెద్దలకు కూడా అర్థం కావడం లేదు. ముఖ్యమంత్రులకు ప్రభుత్వపరంగా స్థిరమైన అధికారిక నివాస గృహాలు, క్యాంప్ ఆఫీసులు ఉండాల్సిందే. కానీ దీనిని ఆసరా చేసుకుని వాటిని విలాసవంతమైన దర్బార్లుగా మార్చేందుకు వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం ఏ మాత్రం సరికాదు. ముఖ్యమంత్రుల అధికారిక నివాస గృహాలు ప్రజల సొమ్ముతో నిర్మించతలచినప్పుడు పాలకులు కచ్చితంగా కొన్ని నియమాలు పాటించాలి. సదరు నివాసాలను ఎక్కడ, ఎందుకు, ఎంత ఖర్చుతో నిర్మించబోతున్నదీ, వాటి ప్లాన్ ఎలా ఉన్నదీ క్యాబినెట్ సమావేశాల్లో చర్చించాలి, శాసనసభకూ తెలియచేయాలి. ప్రజాక్షేత్రంలో ఆ వివరాలన్నీ ఉంచి, అందరి ఆమోదంతో ముందుకు వెళ్ళాలి. ఇటువంటి కనీస నియమాలు పాటించకుండా, శాశ్వతంగా తామే ముఖ్యమంత్రులం అన్నట్లుగా కేసీఆర్, జగన్, కేజ్రీవాల్‌లు తమ హయాంలో ప్రగతిభవన్, రుషికొండ ప్యాలస్, శీష్ మహళ్ళ విషయంలో వ్యవహరించడం శోచనీయం. జవాబుదారీతనాన్ని విస్మరించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఎంత గొప్ప నాయకుడైనా ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు : ఎస్సై ఏ. అనిల్ కుమార్



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 18 (ప్రజా కలం ప్రతినిధి ) తెలంగాణ రాష్ట్రంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని. అందులో భాగంగానే ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని గండి హనుమాన్ దేవాలయం వద్ద పోలీస్ రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో చెక్పోస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ చెక్ పోస్ట్ ద్వారా ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు 24 గంటల పాటు కఠినంగా పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు. కావున అక్రమ రవాణా ఎవరైనాచేస్తే వారిపై కఠినచర్యలుతీసుకుంటామనిఎస్ఐ వివరించారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

## ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు - పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యం

## నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



సుల్తానాబాద్,ఫిబ్రవరి18:(ప్రజాకలం ప్రతినిధి)ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలని పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యం పని చేయాలని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉమ్మడి మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్,కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం సుల్తానాబాద్, ఎలిగేడు,జూలపల్లి మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,పట్టభద్రులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేశారు. ప్రతి ఒక్క పట్టభద్రుని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. సంవత్సరం కాలంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు అందించిన ఉద్యోగాలు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దానాయక్ దామోదర్ రావు,పట్టణ అధ్యక్షులు అబ్బాయి గౌడ్,మండల అధ్యక్షులు చిలుక సతీష్,ఎలిగేడు మండల అధ్యక్షులు సమా రాజేశ్వర్ రెడ్డి,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

## - ప్రధమ వర్ధంతి సందర్భంగా ఆర్థిక సహాయాన్ని పంపించిన పి ఎస్ ఆర్



ఎండపల్లి, ఫిబ్రవరి 18 : ( ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన వడుకాపురం శ్రీనివాస్ తొమ్మిది నెలల క్రితం మృతి చెందారు మృతుని కుటుంబం ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ఈ ప్రాంత దాన కర్ణుడు వెల్గటూర్ మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాస రావు 5000/- రూపాయల ఆర్థిక సహాయం పంపించారు. అలాగే పడకల్ గ్రామానికి చెందిన పొలాడి కిషన్ రావు 2000 రూపాయలు పేరాల శ్రీపతిరావు, తూకుంట్ల వసంతరావు, బద్దెనపెల్లి లచ్చయ్య, గాదె విజయ్ కుమర్, కంది విష్ణు మనిషికి 1000 రూపాయల చొప్పున పన్నెండు మెయిల రూపాయల ను జమ చేసి మృతుడి ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం రోజున వడకాపురం అశోక్, వడకాపురం అంజయ్య, వడకాపురం లక్ష్మణ్, కంది విష్ణు చేతుల మీదుగా మృతుడి తల్లి జెన్నమ్మ, భార్య శ్యామల కు ఇట్టి నగదు ను అందించడం జరిగిందని కంది విష్ణు తెలిపారు.

# ఓబి కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెకు ఏఐటియుసి మద్దతు..

## - రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి

గోదావరిఖని, ఫిబ్రవరి18: (ప్రజా కలం ప్రతినిధి)



రామగుండం రీజియన్ పరిధిలోని ఓపెన్ కాస్ట్ లలో ఉన్న ఓ.బి కాంట్రాక్టు కంపెనీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు గత మూడు రోజులుగా తమ న్యాయమైన డిమాండ్ ల సాధన కోసం సమ్మె చేస్తున్నారని వారి సమ్మెకు సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి మద్దతు తెలుపుతుందని ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర తిరుపతి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు గాని, 22 జీవో ప్రకారం వేతనాల హామీని నెరవేర్చాలని కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను స్థానిక రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ చొరవ తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని ఏఐటియుసి పక్షాన కోరుతున్నామని లేనిచో సింగరేణి యాజమాన్యంపై ప్రత్యక్ష పోరాటాలకు ఏఐటియుసి యూనియన్ సిద్ధమవుతుందని ఆయన పేర్కొన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం, ఓ.బి కాంట్రాక్టు కంపేనీలు చొరవ తీసుకుని సమ్మెకు ముగింపు పలకాలని ఆయన కోరారు.

# ఉపాధ్యాయ ఎన్నికల్లో కార్పొరేట్ అభ్యర్థులను నమ్మవద్దు

మేడిపల్లి ఫిబ్రవరి 18 (ప్రజా కలం ప్రతినిధి)

ఎమ్మెల్సి టికెట్ పదికోట్లకు కొనుక్కుని వంగ మహేందర్ రెడ్డికి బరిలో నిలిచారని అరోపించారు టీచర్ ఎమ్మెల్సి రాఘోత్తంరెడ్డి. రియల్ ఎస్టేట్ వ్యాపారిగా వంగ మహేందర్ రెడ్డి మారారని, డబ్బుల సంపాదన ధ్యేయంగా ఎన్నికలలో పోటికి దిగుతున్నాడని తెలిపారు..ప్రైవేటు స్కూల్ లు, కాలేజీలు, రియల్ ఎస్టేట్ దందాలు సాగించే మహేందర్ రెడ్డికి సర్కార్ బడులపై చిత్తశుద్ధి ఎక్కడిదని ప్రశ్నించారు.. ఉపాధ్యాయులకు సేవ చేసే వ్యక్తికే టీచర్లు ఓటు వేయాలని కొరారు.. అక్రమార్జన కొసమే పలువురు అభ్యర్దులు ఎన్నికలలో పోటికి దిగారని, వారికి ఉపాద్యాయులు తమ ఓటుతో బుద్దిచెప్పాలని అన్నారు.. టీచర్స్ ఎమ్మెల్సి ఎన్నికలు రాజకీయ ఎన్నికలు గా మారాయని, కార్పోరేట్ శక్తులు పదవిపై అశతో టీచర్స్ ఎన్నికలలో పోటికి దిగుతున్నారని ఆరోపించారు.. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారించే వారినే ఎమ్మెల్సి గా గెలిపించాలని రాఘోత్తంరెడ్డి పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమం లో ఎస్టియూ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి సదానందం గౌడ్, ఉపాధ్యక్షుడు శనిగరపు రవి,జిల్లా అధ్యక్షుడు మచ్చ శంకర్, ప్రదాన కార్యదర్శి బైరం హరికిరణ్, పిఅర్ టియూ జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు, ప్రదాన కార్యదర్శి శ్రీదర్ పలువురు పాల్గొన్నారు..

# నుమాయిష్ లో సింగరేణి సేవా సమితి స్టాల్ కు ద్వితీయ బహుమతి..

## - సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ అభినందనలు



గోదావరిఖని, ఫిబ్రవరి 18, (ప్రజాకలం ప్రతినిధి)

హైదరాబాద్ నాంపల్లిలో జరిగిన 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) లో సింగరేణి సేవా సమితి ఏర్పాటు చేసిన మహిళా శక్తి మార్కెట్.. స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల్ కు ద్వితీయ బహుమతి లభించింది. నుమాయిష్ లో మొత్తం 2200కు పైగా స్టాల్స్ ను ఏర్పాటు చేయగా.. ఇందులో ప్రభుత్వ విభాగంలో సింగరేణి సేవా సమితి స్టాల్ కు బహుమతి లభించింది. సోమవారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. స్టాల్ డెకరేషన్, వస్తు విక్రయాలు జరుగుతున్న తీరు, సందర్శకుల అభిప్రాయాలు తదితర అంశాలను పరిశీలించిన న్యాయ నిర్ణేతలు ఉత్తమ స్టాల్స్‌ను ఎంపిక చేసినట్లు సొసైటీ నిర్వాహకులు వెల్లడించారు. నుమాయిష్ లో ప్రదానం చేసిన బహుమతిని ఈడీ (మార్కెటింగ్), జీఎం(కో ఆర్డినేషన్), సింగరేణి సేవా సమితి ఉపాధ్యక్షులు ఎస్డి.ఎం.సుభానీ, పీఆర్వో, సేవా సమితి కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్ లు సీఎండీ ఎన్.బలరామ్ కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ... సింగరేణి స్టాల్ కు బహుమతి ద్వారా గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లోనూ మహిళల స్వయం ఉపాధి కోసం సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణలు అందజేస్తున్నామన్నారు. అలాగే స్వయంగా యూనిట్లు ఏర్పాటు చేసుకున్న మహిళల వస్తువులను విక్రయించేందుకు వీలుగా హైదరాబాద్ నుమాయిష్ లో ప్రతీ ఏటా స్టాల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే కాకుండా ఉప్పల్ శిల్పారామంలోనూ సేవా సమితి స్టాల్ ద్వారా సేవా ఉత్పత్తులను విక్రయించేందుకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగ యువతీ యువకులకు కూడా సంస్థ తరఫున వృత్తి శిక్షణలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. 45 రోజుల పాటు సాగిన నుమాయిష్ లో సింగరేణిని లోని 10 ఏరియాలకు చెందిన మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దాదాపు 6 లక్షలకు పైగా విలువ చేసే క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగ్లు, మగ్గంపై తయారీ చేసిన ఉత్పత్తులను విక్రయించారు. తమకు గత 20 ఏళ్లుగా నుమాయిష్ లో స్టాల్స్, హైదరాబాద్ లో వసతి ఏర్పాటు చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి సేవా సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# గీత పారిశ్రామిక సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజా కలం) గీత పారిశ్రామిక సంఘం బాధ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి మల్లేశం తెలిపారు. ఎన్నికల అధికారిగా వ్యవహరించిన అసిస్టెంట్ రిజిస్టర్ సిహెచ్ మల్లేశం ఆధ్వర్యంలో గీత పారిశ్రామిక సహకార సంఘంకు నూతన అధ్యక్షులుగా పూదరి సుధాకర్ గౌడ్,ఉపాధ్యక్షులుగా చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. డైరెక్టర్లుగా ఇద్దరూ మహిళలు, ఏడుగురు డైరెక్టర్లు ఎన్నికల్లో గెలుపొందినట్టు వివరించారు. డైరెక్టర్లుగా చెర్లపల్లి సత్యమ్మ, అంగ లక్ష్మీబాయి,ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్ గుండావేని ప్రణయ్ గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, గొట్టిపర్తి రాజేందర్ గౌడ్,బక్కూరి రమేశ్, గెలుపొందారు. వీరికి ఎన్నికల అధికారి సిహెచ్ మల్లేశం నియామక పత్రం అందజేశారు. నూతనంగా అధ్యక్షులుగా ఉపాధ్యక్షులకు ఎన్నికైన వారిని సంఘ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఏకగ్రీవంగా ఎన్నిక సహకరించిన డైరెక్టర్లకు గీత కార్మిక సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్ల చిన్నయ్య గౌడ్, పూదరి శ్యామ్ గౌడ్ చర్ల పెల్లి హనుమాన్ల గౌడు ,సుద్దాల వెంకటనారాయణ గౌడ్,ముంజే సత్య నారాయణ గౌడ్, గొట్టిపడత చంద్రయ్య గౌడ్, కోటగిరి అనిల్ గౌడ్, చర్లపల్లి అరుణ్ దీప్ గౌడ్, అంగ రవి గౌడ్ మాదాసు శ్రీను గౌడ్, పుల్ల శేఖర్, చిన్న అంజయ్య, గంగారం, వెంకటేశ్వర్లు, వందల శ్రీనివాస్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు లో ఉపాధి.. ఉద్యోగ అవకాశాలు

## - ప్రపంచ మాతృభాష దినోత్సవం లో మాట్లాడిన వక్తలు

గోదావరిఖని, ఫిబ్రవరి18: (ప్రజా కలం ప్రతినిధి)




ప్రపంచ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓజా ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన విస్తృత ఉపన్యాసం కార్యక్రమంలో జంగారెడ్డి గూడెం లోని చత్రపతి శివాజీ త్రి శత జయంతి (సిఎస్ టి ఎస్) ప్రభుత్వ కళాశాల లో తెలుగు ఉపన్యాసకులుగా పని చేస్తున్న డా. జి. వెంకట లాల్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. తెలుగులో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అనే అంశంపై ప్రసంగించారు. తెలుగు భాష ద్వారా అనేక రంగాల్లో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, అవి ప్రధానంగా ప్రభుత్వ, ప్రైవేటు, సాంకేతిక, సాంస్కృతిక, రాజకీయ రంగాలలో (పత్రికా రంగంలో, మీడియా రంగంలో, ప్రచురణారంగంలో, విద్యారంగంలో, అనువాద రంగంలో, సినీ రంగంలో తెలుగు భాషావేత్తలకు, ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని ఉదాహరణలతో సహా ప్రబోధించారు. విద్యార్థులకు ఎంతో ఉపయుక్తమైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పై కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు కళాశాల తెలుగు లెక్చరర్లు ఎస్. సమత, కె. అరుణ ను కళాశాల ప్రధాన చార్యులు, ప్రిన్సిపల్ డా. జై కిషన్ ఓజా అభినందించారు. ఎంతో దూరం నుండి మా కళాశాల విద్యార్థులకు మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాల గురించి వివరించడానికి విచ్చేసిన డా. జి. వెంకట లాల్ కు ప్రత్యేకమైన కృత్షతలు తెలియజేశారు. అదేవిధంగా తెలుగు భాష ద్వారా ఇన్ని అవకాశాలు ఉన్నాయన్న విషయం ఇంతవరకు మాకు ఎవరు చెప్పలేదని విద్యార్థులు స్పందించి ముఖ్యఅతిథికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఏ. సాంబశివరావు, సీనియర్ అధ్యాపకులు డా. జి. సుబ్బారావు, డా. పి. శంకరయ్య, డా. బి. తిరుపతి, డా. జి. శారద, డా. డి. కిరణ్మయి, పి. శ్రీదేవి, డా. సురేష్, డా. నరేష్, డా. అజయ్ కుమార్, డా. స్రవంతి, డా. నరేష్, పి. ఉషారాణి పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మాజీ జెడ్పిటిసి పరామర్శ

కాల్వ శ్రీరాంపూర్,ఫిబ్రవరి18:(ప్రజాకలం ప్రతినిధి) మండలంలోని మొట్లపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జిలకర రామస్వామి,బెజ్జల వంశీ,కుటుంబాలతో పాటు రాందేని గట్టు మల్లమ్మ,దొమ్మటి వెంకటయ్య,రాందేని యశోద,ల కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వెళ్ళబుచ్చారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉండి పూర్తి సహాయ సహకారాలు అందించారన్నారు. వీరి వెంట మాజీ సర్పంచ్ గోనె శ్యామ్,మాజీ ఎంపీటీసీ బొలమల్ల కౌసల్య శంకర్,గాదర్ల రవి,మొండయ్య,బిఆర్ఎస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు ధర్మల రవి,బేజ్జల నరేష్ తదితరులు ఉన్నారు.



# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

బుధవారం, ఫిబ్రవరి 19, 2025

కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి




## ప్రమాదం జరుగకుండా నివారణ చర్యలు

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి: బుగ్గారం మండల కేంద్రంలో మంగళవారం రోజున ట్రాక్టర్స్ యూనియన్ వారి సహకారంతో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ట్రాక్టర్ లకు వెనుక వచ్చే వాహన దారులు గుర్తించే విధంగా రేడియం స్టిక్కర్స్ అతికించడం జరిగింది.దీనివల్ల రాత్రి పూట వ్యవసాయ నిమిత్తం పనులకు వెళ్లే వాహనాలనుండి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు అని రెడీయం వల్ల ప్రమాదాలను నివారించవచ్చు అని అందుకే యూనియన్ సహకారం తో ఇట్టి కార్యక్రమం చేయడం జరిగింది అని దీనికి ట్రాక్టర్ యజమానులు సహకరించి కార్యక్రమం విజయవంతం చేసారు అని స్థానిక ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో యూనియన్ సభ్యులు పరమల శ్రీనివాస్,మామిడి మహేష్, మాదాసు రెడ్డి, భారతపు జితేందేర్, ఇల్లందుల స్వామి, చింతపండు హరీష్, నరేష్, కొడిమ్యాల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు




# ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి - విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా సరఫరా కొనసాగించాలి
- రైతు భరోసా పై గ్రీవెన్స్ సెల్ ను జిల్లాలలో ఏర్పాటు చేయాలి - 5 రోజులలో అదనపు భూ వివరాల నమోదు పోర్టల్ లో పూర్తి చేయాలి
- ప్రతి నీటి చుక్కను వినియోగించుకొని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి - వేసవిలో త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు
- ఎన్నికల కోడ్ తర్వాత రేషన్ కార్డుల పంపిణీ కు సన్నద్ధం కావాలి - ప్రజలు పదే పదే రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు
- ప్రభుత్వ కార్యక్రమాల అమలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్

జగిత్యాల ఫిబ్రవరి 18 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి):

ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.మంగళవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ప్రభుత్వ కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు త్రాగు నీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు , డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై ముఖ్య కార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ,గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ 15 వేల 623 మెగా వాట్లు ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. 17 వేల మెగా వాట్ల పీక్ డిమాండ్ వచ్చిన సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు జరిగాయని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ పేర్కొన్నారు. సబ్ స్టేషన్ వారిగా అదనపు విద్యుత్ పంపిణీ తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తవుతున్నాయని సీఎస్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్ కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదుర య్యాయని,ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగు నీటి స్కీం, ఇతర త్రాగు నీటి స్కీంలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి ఎస్ అన్నారు.





రైతు భరోసా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటి వరకు 3 ఎకరాల వరకు రైతులకు ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున పెట్టుబడి సహాయం అందిందని, 63% పట్టాదారులు సహాయం పొందారని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయెతర భూమి గా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, నేడు వాటిని సరి చేసే అవకాశం రైతు భరోసా పోర్టల్ లో అందించామని అన్నారు.

రైతు భరోసా పోర్టర్ లో మిగిలిన వ్యవసాయ భూముల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్లు 5 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. రైతు భరోసా పై ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆ మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. యాసంగి పంటకు అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, ఎక్కడైనా ప్యాక్ (పి.ఎ.సి.ఎస్) దగ్గర స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు.

యాసంగి సాగు నీటి సరఫరా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,. ఆన్, ఆఫ్ విధానంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగు నీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు.

ఎస్సారెస్పీ సాగు నీరు అందే కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ సూర్యాపేట, మహబూబాద్ జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాలపాటు అప్రమత్తంగా ఉంటూ పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు.

వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా పై సిఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ, మిషన్ భగీరథ ద్వారా 25 వేల హాబిటేషన్స్ కు త్రాగు నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు.

మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా స్కీములు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకొవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.

రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ, ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలించి రేషన్ కార్డులు జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ , మహబూబ్ నగర్ జిల్లాలలో నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలో కొత్త కార్డుల జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డులో స్మార్ట్ ని ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు.

జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాల పై నివేదిక అందించాలని సి ఎస్ తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ నుండి అదనపు కలెక్టర్ బి ఎస్ లత, డిఆర్డిఓ, రఘు వరుణ్ ఇన్చార్జి డిపిఓ మధన్ మోహన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్




ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 18 (ప్రజా కలం ప్రతినిధి) దేవాలయాల్లో చోరీలకు పాల్పడుతున్న తూర్పాటి కనకయ్య ను అరెస్ట్ చేసినట్టు ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఒక సంవత్సరం డిసెంబర్ నెలలో పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడిపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దొంగతనానికి పాల్పడినాడు. ఇబ్రహీంపట్నం క్రాస్ రోడ్ వద్ద మంగళవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని విచారించగా, తూర్పాటి కనకయ్య, రేకుర్తి గ్రామం, కరీంనగర్ చెందినవాడు. మేడిపల్లి గ్రామ శివారులోనే గల గుడిలో రెండు నెలల క్రితం దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నాడు. ఇతడు గతంలో వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో గుడిలలో దొంగతనానికి పాల్పడి జైలుకు వెళ్లి వచ్చి ఉన్నాడు. అయితే అతడిని ఇబ్రహీంపట్నం క్రాస్ రోడ్ వద్ద అరెస్టు చేసి విచారణ అనంతరం అతడిని కోర్టులో హాజరు పరుచనున్నట్లు ఎస్సై అనిల్ తెలిపినారు.

## శిథిలమైన నాలాలను పునర్ నిర్మించేందుకు చర్యలు

**- రామగుండం నగరపాలక సంస్థ ఇంచార్జ్ జె. అరుణ శ్రీ**

గోదావరిఖని, ఫిబ్రవరి 18: (ప్రజా కలం ప్రతినిధి)

మురుగు నీరు నిలిచిపోకుండా శిధిలమైన నాలాలను పునర్నిర్మించే%శీ%దుకు చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి) జె. అరుణ శ్రీ ఆదేశించారు. మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 10, 38, 39 డివిజన్ లలో పర్యటించి ఉపరితల కాలువలను పరిశీలించారు. 2 ఎ ఇంక్ లైన్ మోరీ వద్ద శిధిలమైన నాలా కారణంగా మురుగు నీరు నిలిచి పోయిన నేపధ్యంలో సాధ్యమైనంత త్వరగా పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్ష కాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా వరద నీటి కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. 39 వ డివిజన్ లోని ఎన్ టి పి సి డంపింగ్ యార్డ్ ను పరిశీలించి చెత్త పేరుకుపోకుండా కుప్పలను ఎప్పటికప్పుడు తొలగి%శీ%చాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా చెత్తను తగలబెట్టరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, ఎస్ ఇ శివానంద్, డి ఇ ఇ జమీల్ తదితరులు పాల్గొన్నారు.




### వికసిత భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో

## మైనింగ్ రంగానికి కీలక పాత్ర

- క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లో అవకాశాలపై సింగరేణి అధ్యయనం
- ఎంఈఏఐ జాతీయ సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

గోదావరిఖని, ఫిబ్రవరి17: (ప్రజా కలం ప్రతినిధి)

మన దేశాన్ని 2047 నాటికి అగ్రదేశంగా తీర్చిదిద్దేందుకు రూపొందించుకున్న వికసిత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగం పాత్ర అత్యంత కీలకమని.. ముఖ్యంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో గణనీయమైన పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, ఉప ముఖ్యమంత్రి వర్యులు ప్రోత్సాహంతో క్రిటికల్ మినరల్స్ అన్వేషణలో ఉన్న అవకాశాలపై సింగరేణి ఆధ్వర్యంలో అధ్యయనానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా మైనింగ్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, బడ్జెట్లో ప్రత్యేక నిధులను కేటాయించడం ద్వారా ఈ రంగంపై దృష్టిసారిస్తోందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ సంస్థ సంస్థల ఆధ్వర్యంలో బొగ్గు , ఇనుము తదితర ఖనిజాన్వేషణ పెద్ద ఎత్తున సాగుతోందని, రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్ కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో "ఖనిజ అన్వేషణ: ఆత్మనిర్భర్ వికసిత భారత్ %-% 2047 వైపు ముందడుగు" అన్న అంశంపై హైదరాబాద్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. లిథియం, కోబాల్ట్, నికెల్ తదితర అరుదైన ఖనిజాల అన్వేషణ చేపట్టడం ద్వారా భవిష్యత్ టెక్నాలజీ అభివృద్ధికి దోహదపడిన వాళ్లం అవుతామన్నారు. ముఖ్యంగా మన దేశాన్ని 2070 నాటికి నెట్ జీరో గా మార్చాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ అరుదైన ఖనిజాల అన్వేషణ ప్రస్తుతం అత్యవసరమన్నారు. వీటి కోసం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ అనుమతుల జారీని వేగవంతం చేయడం ద్వారా ముందడుగు వేయచ్చన్నారు. అదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ లాంటి అత్యాధునిక సాంకేతికతలను మైనింగ్ లో విస్తృతంగా ఉపయోగించుకోవాలన్నారు. అక్రమ మైనింగ్ ను నిరోధించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడవచ్చన్నారు. ఈ సదస్సులో ఎన్ ఎం డీ సీ డైరెక్టర్(కమర్షియల్) వి.సురేశ్, డైరెక్టర్ (టెక్నికల్), ఎంఈఏఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్మన్ వినయ్ కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.విశ్వనాథ్, సలహాదారు ఎ.కె.శుక్లా, విశ్రాంత డైరెక్టర్ సత్పతి, ఎన్ ఎల్ సీ విశ్రాంత సీఎండీ సురేంద్ర మోహన్ మాట్లాడారు. సింగరేణి జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, ఎంఈఏఐ సభ్యులు, మైనింగ్ రంగ నిపుణులు పాల్గొన్నారు.




## ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



మెట్ పల్లి: ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజా కలం) మల్లాపూర్ మండలం లోని సాతారాం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లుమెట్ పల్లి సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇందులో ఒకటి పట్టణ శివారులోని రైల్వే బ్రిడ్జి వద్ద, మరొకటి వెంపేటలో పట్టుకున్నట్లు సిఐ తెలిపారు. వీటి యజమానులు ప్రశాంత్, అర్ష మురళి, డ్రైవర్ బాలయ్య ల పై మెట్ పల్లి ఎస్ ఐ కిరణ్ కుమార్ కేసు నమోదు చేసి, ఇసుకను తహసీల్దార్ కు,ట్రాక్టర్, యజమానుల పై చర్యల నిమిత్తం కోర్ట్ కు పంపినట్లు సిఐ తెలిపారు. మెట్ పల్లి సర్కిల్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేయడం ట్రాక్టర్, లారీల యజమానులు మానుకోవాలి. లేకుంటే కఠిన చర్యలు ఎదుర్కోవలసి ఉంటుందని సీఐ నిరంజన్ రెడ్డి వెల్లడించారు.

### ఈనెల 20న ఇటిక్యాల్ లో

## ఉచిత కంటి వైద్య శిబిరం

రాయికల్ ఫిబ్రవరి 18 (ప్రజా కలం ప్రతినిధి) రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 20తేదీ గురువారం రోజున ఇటిక్యాల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు రాయికల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్ తెలిపారు.కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యులు శిబిరానికి హాజరై కంటి పరీక్షలు చేసి మోతే బిందు ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి రేకుర్తి కరీంనగర్ కంటి వైద్య హాస్పిటల్ లో కంటి ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు.ఇట్టి శిబిరం రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 2 గంట వరకు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. శిబిరానికి వచ్చేవారు తెల్ల రేషన్ కార్డు,ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తీసుకురావాలని తెలిపారు. సమాచారం కొరకు ప్రోగ్రాం చైర్మన్ కొమ్ముల ఆది రెడ్డి 9441057050, కో చైర్మన్ బొడ్గం అంజిరెడ్డి 9949681986, కనపర్తి శ్రీనివాస్ 9849366019, మండలోజు శ్రీనివాస్ 9949325389 చరవాణిలో సంప్రదించాలని తెలిపారు.

## ఇటిక్యాల ఉన్నత పాఠశాల, మాడల్ స్కూల్లలో ఎఫ్.ఎ మార్కులను పరిశీలించిన మానిటరింగ్ టీం...

**- ప్రభుత్వ పాఠశాలల్లో నే నాణ్యమైన విద్య... జిల్లా మానిటరింగ్ కమిటీ**

రాయికల్ ఫిబ్రవరి 18 (ప్రజా కలం ప్రతినిధి) రాయికల్ మండలంలోని ఇటిక్యాల ఉన్నత పాఠశాల, మాడల్ స్కూల్లలో ఎఫ్.ఎ మార్కులను జిల్లా మానిటరింగ్ టీం సభ్యులు తాట్లవాయయి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్, ఇటిక్యాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ లు పదవ తరగతి ఎఫ్.ఎ మార్కులను, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ విద్యను, ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. వార్షిక పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించాలని ఆదిశగా విద్యార్థులు కష్టపడి చదివి ధైర్యం తో భయం లేకుండా పరీక్షలు వ్రాయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానిటర్ టీం సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ, బొమ్మకంటి రవి కుమార్, వేముగంటి గిరిధర్, మండలోజు రవీందర్, ఆర్.యు.పి.పి.రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, గాజంగి రాజేశం తదితరులు పాల్గొన్నారు.



## అదృశ్యమైన వృద్ధుడి అప్పగింత




నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజా కలం)

తప్పిపోయిన వృద్ధుడిని వారి కుటుంబ సభ్యులకు నిజామాబాద్ రైల్వే ఎస్ఐ సాయిరెడ్డి అప్పగించారు. నాందేడ్కు చెందిన షేక్ బాబా ఈ నెల 14న కరీంనగర్కు తన కూతురు వద్దకు వెళ్లి నిజామాబాద్ కు వచ్చాడు. నిద్ర మబ్బుల్లో నాందేడ్ ట్రైన్ అనుకొని ముఖేడ్ రైలు ఎక్కి అక్కడ దిగి ఎటు వెళ్లాలో తెలియక అక్కడే ఉండిపోయాడు. సీసీ కెమెరాలు ద్వారా దర్యాప్తు చేపట్టిన రైల్వే పోలీసులు వృద్ధుడిని గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ఎంపీ అరవింద్ ను కలిసిన జర్నలిస్టులు

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజా కలం)



జర్నలిస్టులకు అండగా ఉంటానని ఎంపీ ధర్మపురి అరవింద్ హామీ ఇచ్చారు. జర్నలిస్టుల వరుస మరణాలు బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. జిల్లాకు పసుపు బోర్డు సాధించిన తర్వాత తొలిసారిగా నిజామాబాద్లో పర్యటించిన అరవింద్ను జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలిశారు. సుభాష్ నగర్లోని తన నివాసంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. జిల్లాలో తాజా రాజకీయ పరిస్థితులు, అభివృద్ధి పనులు తదితర అంశాలపై చర్చించారు.

## రాష్ట్ర జూడో అసోసియేషన్లో జిల్లా వాసులు




నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్ర జూడో అసోసియేషన్లో నిజామాబాద్ జిల్లా బాధ్యులకు చోటు లభించింది. హైదరాబాద్లో జరిగిన రాష్ట్ర సంఘం ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న మేకల అభినవ్ సంయుక్త కార్యదర్శిగా, అనిత ఈసీ మెంబర్, నవీన్ నిర్వహణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘం బాధ్యులు నూతన కార్యవర్గాన్ని వెల్లడిస్తూ ఎన్నికైన వారిని అభినందించారు.

## రాత్రి హొటళ్ల నిర్వహణకు ఎమ్మెల్యేకు వినతి

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజా కలం)



నగరంలో హొటళ్ల నిర్వాహణ కోసం రాత్రి 12 గంటల వరకు అనుమతించేలా చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ హొటల్, రెస్టారెంట్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు ఎ మ్మెల్యే ధన్పాల్ గారికి వినతిపత్రం అందజేశారు. రాత్రి 10:30 గంటలకు హొటళ్లను, రెస్టారెంట్లను మూసివేయాలని వచ్చిన ఉత్తర్వులతో తమ వ్యాపారం దెబ్బతింటుందని వారు తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు సర్వీస్ చేసే అవకాశం లేకుండాపోతుందన్నారు.

## సీఎం 30 సార్లు ఢిల్లీ వెళ్లారు



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజా కలం) ఎంమ్మెల్సీ కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శలు గుప్పించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల ప్రేమతో పరిపాలించారన్నారు. కానీ 14 నెలల్లో సీఎం రేవంత్ రెడ్డి 30 సార్లు ఢిల్లీ వెళ్లారని విమర్శించారు. ఎవరు ఏమనుకున్నా ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంటా అన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

## పోలీసు కానిస్టేబుల్ కు డ్రైవింగ్లో శిక్షణ

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజా కలం)



నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్స్కు విడతల వారీగా డ్రైవింగ్ లో శిక్షణ ఇస్తున్నామని ఇన్ ఛార్జ్ పోలీస్ కమిషనర్ సింధూ శర్మ తెలిపారు. పోలీసులకు డ్రైవింగ్ ఎంతగానో ఉపయోగపడుతుందని, చాలా మంది వాహన డ్రైవింగ్ సరిగ్గా నడపడం రాక ఇబ్బందులు పడుచున్నారన్నారు. ఈ క్రమంలో సబ్ డివిజన్ల పరిధిలో విడతల వారీగా డ్రైవింగ్ పై శిక్షణ ఇస్తున్నామని వివరించారు.

## నవాబుపేట్ లో బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తాను

### - నవాబుపేట్ మండల బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కడిచర్ల సుధాకర్

వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 18(ప్రజాకలం ప్రతినిధి )

రాబోయే స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపిస్తామని మండల బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి కడిచర్ల సుధాకర్ అన్నారు. నవాబుపేట మండలం మాదారం గ్రామానికి చెందిన కడిచర్ల సుధాకర్ మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. నవాబుపేట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి, ముఖ్య సలహా దారు మందుల విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఘనపురం శాంతికుమార్, ప్రధాన కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పని చేసేవారికి తగు ప్రాధాన్యత గుర్తింపు ఉంటుందని అన్నారు. కడిచర్ల సుధాకర్ ఈ పదవిని ఒక బాధ్యతగా తీసుకొని బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధిగా నియమితులైన కడిచర్ల సుధాకర్ మాట్లాడుతూ ఈ పదవి



రావటానికి తనను ప్రోత్సహించిన విజయ్ కుమార్, మహేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. అలాగే రాబోయే ఎంపిటిసి, జెడ్ పిటిసి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలం చూపిస్తామని అన్నారు. మండల బిఆర్ ఎస్ పార్టీ నాయకులు నాపై నమ్మకం ఉంచి నాకు ఇంతటి బాధ్యతను ఉంచినందుకు పార్టీని మరింత ముందుకు తీసుకుపోవడానికి నావంతు పూర్తి బాధ్యత పార్టీ కోసం నిరంతరం పనిచేస్తానని అన్నారు.

## షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహంలోని గోడని పునః నిర్మించాలి

### - భద్రాచలం యం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు బొక్కా వినేష్ మాదిగ



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం ఫిబ్రవరి 18

స్థానిక భద్రాచలంలోని షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహంలోని ప్రహరీ గోడ గడిచిన వేసవి కాలంలో పడిపోవడం జరిగిందనీ, ఆ గోడకు ఆనుకొని షెడ్యూల్ కులాల బాలుర వసతిగృహం ఉన్నందున గోడ కూలీ బాలికలు మీద పడిపోయే అవకాశం ఉందనీ, గోడ విరగకముందే దానికి సంబంధించిన నిధులు ఏర్పాటు చేయాలనీ, ఆ హాస్టల్ సంబంధిత ఇన్చార్జులు పై అధికారులకు పలుమార్లు దరఖాస్తు చేసుకున్న స్పందించడం లేదనీ ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి దృష్టికి రావడంతో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు ఆర్డిఓ ని కలిసి తక్షణమే ఆ గోడను పునః నిర్మించాలని మెమోరాండం తో తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొక్క దినేష్ మాదిగ, మహిళా మండల అధ్యక్షురాలు గుండె సుహాసిని మాదిగ ఆధ్వర్యంలో ఆర్డిఓ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క మాట్లాడుతూ భద్రాచలం నడి బొడ్డున యసి గర్ల్స్ హాస్టల్ ప్రహరీ కూలిపోవడం వలన ఇక్కడ చదువుకుంటున్న ఆడపిల్లలు భయభ్రాంతుల మధ్య చదువు కొనసాగిస్తున్నారని గోడ కూలి పోవడం వలన కూడా నిర్మాణం చేయలేదని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు. కూనవరం రోడ్డు నందు బీసీ ఎస్సీ ఎస్టీ హాస్టల్స్ డిగ్రీ జూనియర్ కాలేజ్ లు ఉన్నాయని నిత్యం విద్యార్థినీ విద్యార్థులు ఉండే ప్రాంతంలో మద్యం బెల్ట్ షాపులు సిగరెట్ పాన్ షాపులు విచ్చలవిడిగా నడిపిస్తున్నారని మద్యం సిగరెట్లు తాగి యువకులు మద్యం బాటిల్ ని పగలగొట్టి బీభత్సం సృష్టిస్తున్నారని బాలికలను అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ విషయాలన్నీ కూడా ఆర్డీవో కి వివరించామని ఆమె తెలిపారు. ఆర్డీవో స్పందించి తక్షణమే సంబంధిత అధికారులకు ఈ విషయాల పైన చర్యలు తీసుకునేందుకు తన వంతు కృషి చేస్తానని చుట్టూ ఉన్న మద్యం బెల్ట్ షాపులు సిగరెట్ పాన్ షాపులను ఎత్తివే వేషాల తక్షణమే చర్యలు చేపడతామని అలాగే మహిళల వసతి గృహం ప్రహరీ విషయాన్ని ఉన్నత అధికారులకు వివరించి ప్రహరి నిర్మాణం అయ్యేలా చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొక్క రాంబాబు మాదిగ మరియు బొక్క పున్నయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభను జయప్రదం చేయండి

### - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు..

తల్లాడ, ఫిబ్రవరి 18( ప్రజాకలం న్యూస్ ):

తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభ ఫిబ్రవరి 21న రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రం ఖమ్మం లో జరుగుతుందని ఈ మహాసభజయప్రదం చేయాలని ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం తల్లాడ పట్టణంలో హమాలిఅండ్ మిల్ వర్కర్స్ యూనియన్ తల్లాడ బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యంలో మహాసభగోడపత్రిక ఆవిష్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 5 లక్షల పైగా వివిధ రంగాల్లో హమాలి కార్మికులు ఎగుమతి దిగుమతి లు చేస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్ రైస్ మిల్ సివిల్ సప్లై ఎఫ్ సి ఐ గ్రానైట్ మార్బుల్ ప్రభుత్వ ప్రైవేటు గోడౌన్లో గ్రైన్ మార్కెట్ ఆర్టీసీ ట్రాన్స్పోర్ట్ బజార్ హమాలి జట్టు ముఠా కళాసి దడ వాయి లాంటి పేరుతో వీరిని పిలుస్తారు. హమాలీలు ఒక్కరోజు ఎగుమతులు దిగుమతులు నిలుపుదల చేస్తే ఎక్కడ పని అక్కడ ఆగిపోతుంది కానీ పాలకులు నేటికీ ఎటువంటి చట్టబద్ధమైన కల్పించకపోవడం దుర్మార్గమైన చర్య చట్టబద్ధమైన హక్కులు లేక శ్రమ దోపిడీకి గురవుతున్నారు అంతేకాకుండా అమాలి కార్మికుల యొక్క వేతన ఒప్పందాలు వ్యాపార వర్గాల దయాదాక్షిణాలపై ఆధారపడి ఉన్నాయి పని భద్రత హక్కులు లేకపోవడం వల్ల చాలా దయనీయమైన స్థితిలో కార్మికులు జీవిస్తున్నారు వీరికి చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని అనేకసార్లు ఈ రాష్ట్రంలో కార్మికుల ఓట్లతో గెలిచిన మంత్రులకు ఎమ్మెల్యేలకు అధికారుల దృష్టికి తెచ్చిన గత ప్రభుత్వాలు పట్టించుకోకపోగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే ధోరణి



కొనసాగిస్తుంది. కేంద్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు సమస్యలు పరిష్కారం కోసం అనేక కమిటీలు వేసిన ఫలితం లేకుండా పోయింది నేటి తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా హమాలీలకు సంక్షేమ బోర్డు కార్మిక చట్టాలు అమలు చేస్తామని చెప్పి సంవత్సరం దాటిన హమాలీలకు ఇలాంటి చట్టాలు చేయలేదు. అదేవిధంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీలకుధరలు పెంచాలని డిమాండ్ చేస్తున్నాం సంఘాలు ఎక్కడైతే నిజాయితీగా ఉంటే అక్కడ మాత్రమే హమాలీలకు వేతనాలు పెరుగుతున్న పరిస్థితి ఉంది. కావున తమకు ప్రస్తుతం ఉన్న చట్టాలు మరియు సంఘం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేశాం ఈ ఉద్యమాలను సమీక్ష చేసుకోని భవిష్యత్తు ఉద్యమాల నిర్వహణ కోసం ఫిబ్రవరి 21నరామనర్సయ్య విజ్ఞాన కేంద్రం ఖమ్మం లో తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 4వ మహాసభలకు అధిక సంఖ్యలో కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే లాల్మియా హమాలి సంఘం తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు పటాన్ నాగుల్ మీరా రమణ సిహెచ్ రామకృష్ణ సిహెచ్ రాఘవ రాఘవరావు నాగేశ్వరరావు, రంగారావు, వెంకటేశ్వర్లు, టి శ్రీను కృష్ణయ్య, రాఘవ బడే మియా, నరేష్ వెంకన్న, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## మిలీషియా కమాండర్ లొంగుబాటు...

ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఫిబ్రవరి 18 : సిపిఐ మావోయిస్టు గొంపాడ్ ఆర్పీసీ మిలీషియా కమాండర్ మడకం రామ మంగళవారం ఎటపాక పోలీసు స్టేషన్ లో రంపచోడవరం ఓఎస్డీ జగదీష్ ఆడహల్లి ఎదుట లొంగిపోయాడు. పత్రికా సమావేశంలో ఓఎస్డీ వివరాలు వెల్లడించారు. మడకం రామ గొంపాడ్ గ్రామం, మైత పంచాయతీ ,సుక్మా జిల్లా, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం. 2014 సంవత్సరం లోనే 14 సంవత్సరాల వయస్సులో సిపిఎం కమాండర్ దీర్ఘో భీమా, మిలీషియా సభ్యుల ప్రేరణతో బాలల సంఘం లో జాయిన్ అయ్యాడు. 2018లో సోలంపల్లి ఎల్.ఓ ఎస్ సభ్యుడిగా నియమింపబడ్డాడు. అసమయంలో బిజిఎల్ ఆయుధం తో పాటు 12 సెల్లులు కేటాయించారు. 2019 సంవత్సరం, 2021 సంవత్సరంలో బేజ్జి పోలీసు స్టేషన్ ఎదుట పోలీసుల హతమార్చలనే ఉద్దేశ్యంతో జరిపిన దాడిలో ఇద్దరు పోలీసులు మరణించారు. ఈ ఘటనలో పాల్గొన్నాడు. అదే సంవత్సరం ఎర్రబోరు అటవీ ప్రాంతంలో 7 లారీలను దగ్ధం చేసిన ఘటన లో ఇతను పాల్గొన్నాడు. 2023 లో వేలిపోచ గ్రామ శివార్లలో రెండు టాటా మ్యాజిక్ లు దగ్ధం చేసిన ఘటనలో, అదే సంవత్సరం పోలీసులును హతమార్చలనే ఉ



ద్దేశ్యంతో మిలీషియాసభ్యులుతో ఐఈడి లు అమర్చిన ఘటనలో పాల్గొన్నాడు. 2024 లో కుంట పోలీసు స్టేషన్ పరిధిలోఎన్నికల పోలింగ్ బూత్ మీద కాల్పులు జరిపిన ఘటనలో పాల్గొన్నారు. మావోయిస్ట సిద్దాంతాలుకు విసిగిపోయి ,మావోయిస్టు లో ఆదరణ తగ్గి ,మావోయిస్టు పార్టీ వీడి సాధారణ జీవితం గడపాలని నిర్ణయించుకున్నాడన్నారు. మావోయిస్టు పార్టీ వీడిన వారికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎటపాక సిఐ కన్నపరాజు, సీఆర్పీఎఫ్ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐ ను ఢీ కొట్టి పరారైన కారు

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజా కలం) వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐను ఓ వ్యక్తి కారుతో



ఢీకొని పరారైన ఘటన నిజామాబాద్ లో చోటు చేసుకుంది. సోమవారం రాత్రి ఆర్ ఆర్ చౌరస్తాలో 4వ టౌన్ ఎస్ఐ-2 ఉదయ్ వాహనాల తనిఖీ చేస్తుండగా ఓ కారు వేగంగా వచ్చి ఆయన్ను ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఎస్ఐకి గాయాలయ్యాయి. సిబ్బంది ఎస్ఐని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ వాహనం ఆపకుండా పరారయ్యాడు. కేసు నమోదు చేసినట్లు 4వ టౌన్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి: శరత్



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజా కలం)


రానున్న వేసవి సీజను దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ. శరత్ మంగళవారం సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని హితవు పలికారు.

## ఆరుగురి హత్య.. కోర్టు సంచలన తీర్పు

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజా కలం)

నిజామాబాద్ జిల్లాలో 2023లో సంచలనం రేపిన ఆరుగురి హత్య కేసులో జిల్లా కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ప్రశాంత్, అతని తల్లి వడ్డేమ్మకు జీవిత ఖైదు విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల తీర్పును వెలువరించారు. 2023లో మాక్లూర్ మండల కేంద్రంలో ప్రసాద్ కుటుంబానికి చెందిన ఆస్తిని అతని స్నేహితుడు ప్రశాంత్ కాజేసేందుకు కుట్ర చేశాడు. ఇందుకు ఆరుగురిని హత్య చేశాడు.

## పారిశుద్ధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజా కలం)

నిజామాబాద్ నగరంలో పలు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా వీక్లీ మార్కెట్ చౌరస్తా, తిరుమల టాకీస్ చౌరస్తా, బర్కత్పురా తదితర ప్రాంతాల్లో ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్యలోపాలు లేకుండా సిబ్బంది ప్రతినిత్యం శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

## స్టేట్ లెవెల్ స్కేటింగ్ లో క్రీడాకారులకు మెడల్స్



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజా కలం)

జిల్లా స్టేట్ లెవెల్ స్కేటింగ్ లో జిల్లా స్కేటర్లు మెడల్స్ సాధించారు. హైదరాబాదులో నిర్వహించిన 13వ ఎస్ ప్రో ట్విన్ సిటీస్ రోలర్ స్కేటింగ్ రాష్ట్రస్థాయి స్కేటింగ్ లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ ప్రదర్శించారు. ఇందులో నిజామాబాద్ జిల్లా నుంచి వివిధ కేటగిరీలలో సుమారు 60 మంది క్రీడాకారులు పాల్గొనగా 8 గోల్డ్ మెడల్స్, 12 సిల్వర్ మెడల్స్, 10 బ్రాంజ్ మెడల్స్ సాధించారు.

## రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి: కవిత

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజా కలం)

కేసీఆర్ హయాంలో మహిళలపై నేరాలు చేయాలంటే వెన్నులో వణుకుపుట్టేదని, కానీ ఇప్పుడు రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో మతకల్లోలం లేని ప్రాంతమే లేదని, కాంగ్రెస్ పార్టీ పాలనలో శాంతి భద్రతల సన్నగిల్లాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఏ వర్గానికి కాంగ్రెస్ చేసిందేమీ లేదని విమర్శించారు.



## బాధితులకు ఫోన్ల అప్పగింత



నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజా కలం) నిజామాబాద్ 2వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 9 ఫోన్లను పోగొట్టుకోగా పోలీసులు సిఐఈఆర్ పోర్టల్ సహాయంతో ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు 2వ టౌన్ ఎస్సై యాసిర్ అర్ఫాత్ తెలిపారు. బాధితులు తమ మొబైల్ ఫోన్ పోయిందని పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదుల మేరకు సిఐఈఆర్ పోర్టల్లో ఎంట్రీ చేసి ఫోన్లను కనుగొన్నామని, మంగళవారం వాటిని బాధితులకు అప్పగించామన్నారు. కాగా ఈ కేసుల్లో రాము అనే కానిస్టేబుల్ కష్టపడి ట్రేస్ చేశాడన్నారు.

## రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన ఫారెస్ట్ అధికారులు

ప్రజాకలం ప్రతినిధి ఇల్లెందు ఫిబ్రవరి 18:

మట్టిని తోలుకోవడానికి లంచం కోసం కక్కుర్తిపడిన ఇద్దరు అధికారులు ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. భద్రాద్రి కొత్తగూడెంలో మంగళవారం జరిగిన ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లెందు



మండలం కొమరారం అటవీశాఖ రేంజ్ అధికారి ఉదయ్ కిరణ్, బీట్ ఆఫీసర్ హిరాలాల్ రూ.30 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. రహదారి నిమిత్తం అటవీ భూమి నుంచి మట్టిని తోలుకునేందుకు గుత్తేదారు నుంచి రు.30 వేలు డిమాండ్ చేశారు. ఇంతకుముందే రూ.20వేలు లంచంగా ఇచ్చినట్లు సమాచారం. మళ్లీ గ్రావెల్ తీస్తుండగా అటు విశాఖ సిబ్బందిని పంపించి జేసీబీని, ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. జేసీబీ, ట్రాక్టర్ ను విడిచి పెట్టేందుకు రూ.15000 లంచం తీసుకున్నట్లుగా సమాచారం. అయినప్పటికీ మళ్లీ గ్రావెల్ తోలుకునేందుకు రూ.50 వేలు డిమాండ్ చేయగా రూ.30,000 ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. దీంతో గుత్తేదారు ఏసీబీని ఆశ్రయించడంతో మంగళవారం ఏసీబీ డీఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## మేమున్నాం ధైర్యంగా ఉండు..

### పాఠశాల మిత్రుడికి 22 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన 2006 బ్యాచ్ మల్లెలమడుగు స్కూల్ మేట్స్




ప్రజాకలం ప్రతినిధి అశ్వాపురం ఫిబ్రవరి 18

తనతోపాటు చిన్నతనం నుంచి కలిసి మెలిసి చదువుకున్న స్కూల్ మేట్ మల్లెలమడుగు గ్రామానికి చెందిన లింగాల శివ గుండె సమస్యతో అనారోగ్యం పాలై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడని తెలుసుకొని తనతో పాటు చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు మల్లెలమడుగు 2006 బ్యాచ్ మేమున్నామంటూ 22 వేల రూపాయలు సేకరించి వైద్య సహాయ నిమిత్తం ఈరోజు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ మేట్స్ 2006 బ్యాచ్ గణపరపు శారద, బలగాని పవిత్ర, గంధసిరి శ్రీను, ఆర్.ఎం.పి డాక్టర్ సంపత్, బర్ల కిరణ్, కమటం శంకర్, కాశిపోయిన నాగరాజు, నరేష్ కుడెం నరేష్, కానిస్టేబుల్ రామకృష్ణ, మాస్ రెడ్డి సతీష్ రెడ్డి, మామిడి సత్యనారాయణ, సమరసింహారెడ్డి, గొడుగు సంతోష్, పద్దం అనూష, మహేష్, చిలకమర్తి శ్రీను, ముస్కు ప్రభాకర్ రెడ్డి, నరేష్ రెడ్డి, జానకి రామ్ రెడ్డి, కృష్ణ కాంత్ రెడ్డి, పిట్ట నరేష్, తదితరులు ఆర్థిక సాయం అందించి తోటి మిత్రుడికి అండగా నిలిచారు..

## పట్టబద్రుల ప్రయోజనాలు కాపాడే వ్యక్తి రాజశేఖర్

- పట్టభద్రులంతా రాజశేఖర్ కు మద్దతుగా నిలవాలి
- ఎటపాకలో విస్తృత ప్రచారంలో ...తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పార్టీ పాటి.చలపతిరావు



ప్రజాకలం ప్రతినిధి ఎటపాక ఫిబ్రవరి 18

పట్టభద్రులంతా తమ ప్రాధాన్యత ఓటు తో పేరబత్తుల .రాజశేఖర్ కి మద్దతుగా నిలిచి గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లను అభ్యర్థించారు. సీనియర్ నాయకులు పార్టీ చలపతిరావు. రంపచోడవరం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బాచినేని శ్రీకాంత్ తెలుగు యువత నాయకులు పార్టీ సంపత్ ,వార్డు మెంబర్ అలవాల.వెంకటరావు, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్ మాజీ ఎంపీటీసీ సరిహద్దు వెంకన్న, దాడి రామకృష్ణ పాలడుగు నవీన్ దుద్దుకూరు రాము సద్దెనపు సత్యనారాయణ దాడి శ్రీనివాసరావు,టిడిపి శ్రేణులతోపట్టభద్రుల ఇండ్లకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుద్యోగ సమస్యల పట్ల అవగాహన ఉన్న వ్యక్తి రాజశేఖర్ అని, ఎమ్మెల్సీగా అవకాశం ఇస్తే పట్టబద్రుల ప్రయోజనాలు కాపాడుతారని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తారని అన్నారు. ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక శాతం ఓట్లతో గెలిపించాలని కోరారు.

## కాలుష్యం కోరల్లో.. అప్పల నర్సింహాపురం

### పంటలను కమ్మేస్తున్న పొగ..! - ప్రాణాలు కోల్పోతున్న జీవాలు యాజమాన్యం దగా..! - రోగాల భారిన పడుతున్న ప్రజలు

పాలేరు ఫిబ్రవరి 18(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలోని అప్పలనర్సింహాపురం గ్రామంలోని వివరాలకు వెళితేకళకళలాడే పచ్చటి పంట పొలాలు ఆహ్లాదకర వాతావరణం.. స్వచ్ఛమైన గాలితో ఆ గ్రామం అలరారేది..ఆ గ్రామ పరిసరాల్లో వజ్రాలు దొరకడంతో అందరి దృష్టిని ఆకర్శించేది. కానీ ఇదంతా ఒకప్పటి కథ.. పరిశ్రమల రాక కారణంగా ఇప్పుడు ఆ గ్రామ వ్యధ వర్ణానాతీతం.. కాలుష్య భూతం కోరలు చాచి పంట పొలాలు దారుణంగా దెబ్బతింటున్నాయి.. కలుషిత నీరు తాగిన పశువులు, పక్షులు మృత్యువాత పడుతున్నాయి.. వాతావరణ కాలుష్యానికి అక్కడి జనం రోగాల భారిన పడుతున్నారు.

**అసలు ఏం జరుగింది..** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండల ంలోని అప్పలనర్సింహాపురం ఖనిజ సంపదకు పెట్టింది పేరు. అక్కడ స్పాంజ్ ఐరన్, గ్రానైట్ తోపాటు వజ్రాలకు ప్రసిద్ధి. దీంతో ఆ ప్రాంతంలో స్పాంజ్ ఐరన్, గ్రానైట్ పరిశ్రమలు వెలిశాయి. వవవీటితో పాటు ఇటీవలే కెమికల్ ఫ్యాక్టరీ నిర్మించారు. పరిశ్రమలు ఏర్పాటైతే ఉపాధి లభించి జీవితాలు భాగుపడతాయని ఆశించిన ఆ పల్లెవాసులకు ఆ కంపెనీలే తమ పాలిట శాపంగా మారాయని ఊహించ లేకపోయారు.

**పంటలను కమ్మేస్తున్న నల్ల పొగ**




స్పాంజ్ ఐరన్ పరిశ్రమ నుంచి వెలువడే నల్లని పొగ పంటలను కమ్మేస్తోంది. దుమ్ము, ధూళి కారణంగా సాగుభుములపై సాగు భూములపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. సుమారు ఐదు వందల ఎకరాలు సారవంతం కోల్పోయాయి. పత్తి, మిర్చి, కంది తదితర పంటలు చేతికందడం గగనమైపోయింది.

**కాలుష్యం కోరల్లో ప్రజలు**

ఫ్యాక్టరీల నుంచి వెలువడే కాలుష్యం కోరల్లో చిక్కుకున్న ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రకరకాల రోగాలతో అల్లాడుతున్నారు. చాలా మంది ఆస్తమా తో బాధపడుతున్నారు. స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ దెబ్బకు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని, ఆనందంగా జీవించే పరిస్థితులు కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సుమతి రెడ్డి మహిళా కళాశాలకు స్వయం ప్రతిపత్తి హోదా

### - ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి




హనుమకొండ ఫిబ్రవరి 18 ప్రజా కలం ప్రతినిధి

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని అనంతసాగర్ లో సుమతి రెడ్డి మహిళా ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ గ్రాండ్ కమిషన్ యూజీసీ జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ కల్ యూనివర్సిటీ హైదరాబాద్ జేఎన్టీయూహెచ్ నుంచి స్వయం ప్రతిపత్తి హోదా అటానమస్ స్టేటస్ వచ్చినట్లు ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి తెలిపారు హన్మకొండ కాకాజీ కాలనీలోని ఎస్సార్ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని ముఖ్య నగరాల్లో ఉన్న కళాశాలకు దీటుగా సుమతి రెడ్డి కళాశాల విద్యార్థినులకు కావలసిన మేలుకువలు నేర్పించి వారిని వివిధ రంగాలలో రాణించేందుకు దోహదపడుతున్నామని ఆయన అన్నారు.దేశ విదేశాలలో ఉన్న ఎమ్ ఎన్ సీ కంపెనీలలో సుమతి రెడ్డి కళాశాల విద్యార్థినులు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో ఉన్న కంపెనీలలో వివిధ హోదాల్లో పనిచేస్తూ స్థిరపడ్డారని ఆయన తెలిపారు. కళాశాలకు వచ్చిన హటానమస్ హోదా కళాశాల కీర్తిని మరింత పెంచేందుకు దోహదపడుతుం దన్నారు. ఈ విజయానికి కారణమైన కళాశాల ఎస్సార్ విద్యాసంస్థల కార్యదర్శి ఏ, మధుకర్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.రాజశ్రీ రెడ్డి,అధ్యాపకులు డాక్టర్ ఇ.సుదర్శన్,డాక్టర్ కే. మహేందర్,డాక్టర్ ఎన్.శ్రీవాణి,ఏవో వేణుగోపాల స్వామి,విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలియజేశారు.

## ప్రాదేశిక ఎన్నికలకు 631 పోలింగ్ కేంద్రాలు

హనుమకొండ ఫిబ్రవరి 18 ప్రజా కలం ప్రతినిధి

జెడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో జెడ్పీటీసీ ఎంపిటీసీ ఎన్నికలకు 631 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 12 జెడ్పీ టీసీ లు 129 ఎంపీటీసీల స్థానాలకు ఎన్నికలు జరిపేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.జిల్లాలో 2019లో నిర్వహించిన ప్రాదేశిక ఎన్నికల్లో ఒక్కో కేంద్రంలో 700 మంది ఓటు వేసేలా చర్యలు చేపట్టిన తరహాలోనే ఈ ఎన్నికలు కూడా అదే విధంగా నిర్వహించనున్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఈనెల 11న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితాను ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రదర్శించారు.

శనివారం జెడ్పీ హాల్లో పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రదర్శించారు. ఇప్పటికే జిల్లా ఉన్నతధికారులు అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రాదేశిక ఎన్నికలు పార్టీల గుర్తులతో నిర్వహించే ఎన్నికల నేపథ్యంలో పోటీ చేసేందుకు సీనియర్ నాయకులు పలు పార్టీల నేతలతో రహస్యమంతనాలు జరుపుతున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాలలో ఎన్నికల సందడి ప్రారంభమైంది.

## ఉపాధ్యాయులు సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టాలి - ఏఎంఓ మల్లారెడ్డి

వాజేడు ఫిబ్రవరి 18 (ప్రజా కలం)ఉపాధ్యాయులు సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టాలని ములుగు జిల్లా విద్యాశాఖ ఏ ఎం ఓ మల్లారెడ్డి గారు అన్నారు. వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ట్రైనింగ్ లో పాల్గొన్న మల్లారెడ్డి ఐదు మండలాల (వాజేడు వెంకటాపురం కన్నాయిగూడెం ఏటూరు నాగారం మంగపేట) ఉపాధ్యాయులకు సూచనలు అందజేశారు. రానున్న కాలమంతా ఇంటర్నెట్ అనుసంధానంగా జరుగుతుందని దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు శాస్త్ర సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు శిక్షణ కేంద్రంలో ఇచ్చే సూచనలు పాఠశాలలో పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు విద్యార్థులకు పాఠాలు చక్కగా అర్థమవుతాయని ఉపాధ్యాయులకు పనిభారం తగ్గుతుందని కాబట్టి ఉపాధ్యాయులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**ఐ ఎఫ్ పి విద్యార్థులకు ఉపయోగకరం**

**- MEO తేజావత్ వెంకటేశ్వరరావు**

ఇంటరాక్ట్ ఫ్లాట్ ప్యానెల్ విద్యార్థులకు చాలా ఉపయోగకరమని వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు.ఈ సమావేశంలో ఇంటర్ యాక్ట్ ఫ్లాట్ ప్యానెల్ వినియోగం నిర్వహణ అనే అంశంపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ ఫ్లాట్ ప్యానెల్ లో విద్యార్థులకు అభ్యసన సులభం అవుతుందని ఎంఈఓ అన్నారు. ఉపాధ్యాయులందరూ ఫ్లాట్ ప్యానెల్ నిర్వహణ




గురించి తెలుసుకొని ఫ్లాట్ ప్యానెల్ ను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు.

**ఉపాధ్యాయులకు బోధన సులభం**

**- ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు**

ఇంటరాక్టు ఫ్లాట్ ప్యానెల్ తో ఉపాధ్యాయులకు బోధన సులభం అవుతుందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అన్నారు. సమయం వృధా కాకుండా తక్కువ సమయంలో ఎక్కువ అంశాలను ఫ్లాట్ ప్యానెల్ ద్వారా విద్యార్థులకు అందించవచ్చు అని ఆనందరావు అన్నారు. ఫ్లాట్ ప్యానెల్ ద్వారా ఉపాధ్యాయులకు సమయం మిగులుతుందని ఈ అదనపు సమయాన్ని విద్యార్థుల అభివృద్ధికి ఉపయోగపడుతుంది అన్నారు. ఎటువంటి సందేహాలు లేకుండా ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సన్స్ ద్వారా పూర్తి సమాచారాన్ని పొందాలని ఆనందరావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హిందీ రిసోర్స్ పర్సన్ లు పోరిక స్వరూప్ సింగ్ జాకీర్ అలీ లకావత్ బాలాజీ ఐదు మండలాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బిజెపి అభ్యర్థిని గెలిపించాలని తల్లాడలో ప్రచారం



తల్లాడ, ఫిబ్రవరి 18 (ప్రజా కలం న్యూస్): ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మంగళవారం తల్లాడ పట్టణంలో ప్రారంభించడం జరిగింది. తల్లాడ మండల అధ్యక్షుడు నాగులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ పుల్లారావు యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంబూరి మాట్లాడుతూ ముందుగానే కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు ఓటమిని అంగీకరించి వాళ్ల అభ్యర్థులను నిలపలేదని ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ మూడు స్థానాలను కైవసం చేసుకుంటుందని, ఉపాధ్యాయ గొంతుకై సర్వోత్తమ రెడ్డి సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తారని తప్పకుండా బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డిని మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తల్లాడ పట్టణంలోని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ దామోదర ప్రసాద్, ఇతర ఉపాధ్యాయులను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు నాయుడు, రాఘవరావు, సుదర్శన మిశ్రా,మట్టా ప్రసాద్,సాయిచంద్,కృష్ణారావు, పులి వెంకటేశ్వర్లు,రాయల రమేష్,చౌడ నాగేశ్వరావు, అశోక్,కటికి నరసింహారావు పాల్గొన్నారు.

## నిజామాబాద్ పోలీస్ లైన్ లో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం

నిజామాబాద్ : జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18 (ప్రజా కలం)




నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ వెనుక వైపు ఉన్న పోలీస్ లైన్ లో ప్రమాదవశాత్తు మంగళవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం జరిగింది. ఒక్కసారిగా మంటలు చెలరేగి అక్కడ ఉన్న పలు పాత వాహనాలు దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఎంత మేర నష్టం జరిగిందో తెలియాల్సి ఉంది.

## నర్సిరెడ్డిని కలిసిన కేతినేని హరీష్ చంద్ర, భద్రరాజు..



తల్లాడ, ఫిబ్రవరి 18 ( ప్రజా కలం న్యూస్) తెలంగాణ హైదరాబాద్ లో టీడీపీ రాష్ట్ర కార్యాలయం లో రాష్ట్ర స్థాయి టీడీపీ సమావేశం మంగళవారం జరిగింది. తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు,జిల్లాల వారిగా జరిగిన సభ్యత్వ నమోదు గురించి చర్చించడం జరిగింది. సభ్యత్వ నమోదులో ఖమ్మం జిల్లా ముందంజ లో ఉన్నది అని రాష్ట్ర నాయకులు అభినందనించారు. ఈ సమావేశం లో రానున్న రోజుల్లో గ్రామాల వారిగా గ్రామ కమిటీలు మండల కమిటీలు జిల్లా కమిటీలు ఏర్పాటు చేసే విషయం గురించి ఈ సమావేశంలో చర్చించినారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కోరడమైనది. టిడిపి సభ్యత్వం అత్యధికంగా నమోదు చేయించిన మండల నాయకులు, మరియు జిల్లా నాయకులను రాష్ట్ర టీడీపీ నాయకులు వారిని అభినందించి మెమెంటో ఇచ్చి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఖమ్మం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కేతినేని హరిచంద్ర,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ దుపాటి.భద్రరాజు తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు



హనుమకొండ ఫిబ్రవరి 18 ప్రజా కలం ప్రతినిధి

బంజారుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు హనుమకొండలోని జవహర్ నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు కాకతీయ దూర విద్య కేంద్రం డైరెక్టర్ సురేశ్‌హోలాల్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బంజారాల కోసం సేవాలాల్ మహారాజ్ వినలేని కృషి చేశారని అన్నారు.సేవాలాల్ జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజు నాయక్, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య ఉమెన్ డిగ్రీ కళాశాల సృజనోత్సవ వేడుకలు

హనుమకొండ ఫిబ్రవరి 18 ప్రజా కలం ప్రతినిధి హనుమకొండ భీమారంలోని ఎం టి ఆర్ గార్డెన్లో శ్రీ చైతన్య ఉమెన్ కళాశాల సృజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులు డాన్సులతో హోరెత్తించారు.హన్మకొండలోని శ్రీ చైతన్య ఉమెన్ డిగ్రీ కళాశాల విద్యార్థులు నృత్యాలు చేస్తూ ఆదరగొట్టారు.కళాశాల లో జరిగిన సృజనోత్సవం కార్యక్రమంలో




విద్యార్థులు పాల్గొని ఆడి పాడారు. వివిధ సినిమా పాటలకు నృత్యాలు చేస్తూ హోరెత్తించారు. తోటి విద్యార్థుల చప్పట్లతో ఆ ప్రాంతమంతా మారుమోగింది.విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని కళాశాల నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం పాల్గొన్నారు.

# రైతులు మోటార్లకు కెపాసిటర్లు మార్చుకోవాలి

**-లక్ష్మీదేవి పేట విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం**

**- భూపాలపల్లి డీఈఈ వెంకటేశం**



వెంకటాపూర్ ,( రామప్ప),ఫిబ్రవరి 18 ప్రజాకలం:-

పంటలు పండించే రైతులు మోటార్లకు కెపాసిటర్లు అమార్చుకోవాలని భూపాలపల్లి డి ఈఈ వెంకటేశం అన్నారు. మంగళవారం రోజున వెంకటాపురం మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పోలంబోట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఈఈ వెంకటేశం మాట్లాడుతూ రైతులు విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సూచనలు చేశారు. రేయ్ దుర్గాసిటర్లు అమర్చుకోవడం వలన ఎక్కువ కాలం పాడవకుండా ఉంటుందని పేర్కొన్నారు అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్ వోల్టేజ్ హెచ్చుతగ్గులను నివారిస్తుందని తెలిపారు. ములుగు ఏడిఈ వేణుగోపాల్, వెంకటాపూర్ ఏఈ రమేష్, ఏఎల్ఎం లు కృష్ణాకర్, రమేష్ ,సురేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ సందర్శించిన తహసీల్దార్ గిరిబాబు



వెంకటాపూర్ (రామప్ప) ,ఫిబ్రవరి 18, ప్రజాకలం:-

వెంకటాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను మంగళవారం రోజున స్థానిక తహసిల్దార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ బి. గిరిబాబు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ లో పలు విషయాల గురించి ఆరా తీయటం తో పాటు ఫ్రెండ్లీ పోలీస్ గురించి ఆరా తీయటం జరిగింది. అదేవిదంగా పెండింగ్ ఫైల్స్, సి సి కెమెరా ల పని తీరు గురించి తెలుసుకున్నారు. అంతేకాకుండా నైట్ పెట్రోలింగ్ రిజిస్టర్ ను సైతం తనిఖి చేయడం జరిగింది. ముఖ్యం గా ఉపాధ్యాయ ఎం ఎల్ సి ఎలక్షన్స్ ఫిబ్రవరి 27 న ఉన్నందున మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ లో భాగంగా రౌడి షిటర్స్, బైండో వర్స్, హైపర్ సెన్సిటివ్, సెన్సిటివ్ గ్రామాలను గుర్తించుట, లైసెన్స్ వెపన్స్ హ్యాండోవర్ గురించి ఎస్ ఐ జక్కుల సతీష్ కి ఆదేశాలు జారి చేయడం జరిగింది.అనంతరం పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు.

# పాపయ్యపల్లి పాఠశాలను తనిఖీ చేసిన తహసిల్దార్

**పాఠశాల నిర్వహణపై అసంతృప్తి**

**ప్రధానోపాధ్యాయుడి పై ఉన్నతాధికారులకు పిర్యాదు**

వెంకటాపూర్( రామప్ప), ఫిబ్రవరి 18 ,ప్రజాకలం:-

వెంకటాపూర్ మండలం లోని పాపయ్యపల్లి గ్రామం లో గల మండల



పరిషత్ ప్రాథమిక పాఠశాల ను మంగళవారం రోజున వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ పై ఆయన అసహనం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్యాం ఉన్నత అధికారుల అనుమతి లేకుండా పాఠశాల కి గైర్హాజర్ అయ్యారని ఆయన తెలిపారు.మధ్యాహ్నభోజన పథకం లో భాగంగా స్టాక్ రిజిస్టర్ నెల రోజుల నుండి అప్ డేట్ చేయలేదని పేర్కొన్నారు.రోజు వారి మెనూ ప్రకారము భోజనం అందించడము లేదని, వారానికి 3 రోజులు గుడ్లు పెట్టాల్సి ఉంటే 1 గుడ్డు మాత్రమే పెడుతున్నారని అన్నారు.రిజిస్టర్ లోని విద్యార్థుల హాజరు పట్టిక సరిగా నమోదు చేయడం లేదని,పాఠశాల యందు మూత్రశాలలు సైతం పరిశుభ్రముగా ఉంచడము లేదని తెలిపారు.ఇట్టి నివేదికను జిల్లా ఉన్నత అధికారులకు పంపడం జరిగిందని తహసిల్దార్ తెలిపారు.

# పత్తిపల్లి గ్రామంలో ఘనంగా సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి ఉత్సవాలు

ములుగు జిల్లా ప్రతినిది,ఫిబ్రవరి 18 ,ప్రజాకలం:-

మంగళవారం రోజున పత్తిపల్లి గ్రామంలో సేవాలాల్ గోరుమాటి మళావ్ ఆధ్వర్యంలో సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ 286 వ జయంతి ఉత్సవాలలో మహా భోగ్ భండారో, మహా అన్నదానం ఘనంగా నిర్వహించారు, పూజారి బాల బ్రహ్మచారి కిషన్ మహారాజ్, మహభోగ్ నిర్వహించి సేవాలాల్ మహారాజ్ యొక్క విశిష్టతను గోర్ జాతికి చేసిన సేవలను వివరిస్తూ సేవాలాల్ మహారాజ్ యొక్క మార్గాన్ని అనుసరిస్తూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని చెప్పారు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ మాట్లాడుతూ సేవాలాల్ మాహరాజ్ యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ సేవాలాల్ మహారాజ్ జయంతిని గ్రామంలో నిర్వహించడం గొప్ప విషయం అన్నారు సేవాలాల్ మహారాజ్ గుడిని నిర్మిండానికి మంత్రి సీతక్క తో మాట్లాడి సాంక్షన్ చేయిస్తానని అన్నారు, ఈ మహభోగ్ భండారో కార్యక్రమంలో గోర్ సిక్వాడి సేనలు పోరికా రాజ్ కుమార్ , సేవాలల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు రాహుల్ నాయక్ పోరిక, హరిలాల్, బాబు రవివర్మ గ్రామ పెద్దలు పోరిక నందా నాయక్, పోరిక భీమ నాయక్, హట్కర్ హేమ్లాల్, ధరవత్ సారయ్య, ప్రతాప్ సింగ్ ఇస్లావత్ బద్రు , పోరిక భద్రు మూడ్ పుష్ప, యువకులు పోరిక రాజ్ కుమార్, రవీందర్, ప్రవీణ్ కుమార్, రాజేందర్, రాజేష్, రాకేష్, జితేందర్, బాబురాం, అఖిల్, శివ, డిజె సురేష్, రాజేందర్,నరేష్ రాజు, రవి, బబ్లూ, ఝురా ,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు...





# కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను సవరించాలన్న ముత్యంరావు

ఎండపల్లి, ధర్మారం ఫిబ్రవరి 18 : ( ప్రజా కలం ప్రతినిధి ) ఫిబ్రవరి ఒకటో తేదీన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కార్మిక, కర్షక వ్యతిరేక బడ్జెట్ ను సవరించాలని సీఐటీయూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎరవెల్లి ముత్యంరావు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో సంఘ నాయ కులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎరవెల్లి ముత్యం రావు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి మొదట ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ, ఎరువుల ధరల స్థిరీకరణ కోసం ఎలాంటి స్పష్టత నియ్యలేదని పేర్కొన్నారు. అంతేకాకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులలో కోతపెట్టారని, ఉద్యోగాల భర్తీ కోసం ఎలాంటి ప్రణాళికలు రూపొందించలేదని, కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ద్వారా కార్మికులకు, కర్షకులతో పాటు సామాన్యుడికి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే కేంద్రం ఆర్థికంగా సహకరిస్తుందని బడ్జెట్ లో బాహటంగా ప్రకటించడం ఫెడరల్ స్ఫూర్తికి విఘాతమని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ను సవరించి కార్మిక, కర్షక, సామాన్య ప్రజలకు అనుకూలంగా రూపొందించాలని లేనియెడల కార్మికుల పక్షాన సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్, మండల శాఖ అధ్యక్షుడు ఆకుల రాజయ్య, కార్మిక సంఘ నాయకులు శ్రీనివాస్, రాజు, రాయలింగు, కుమార్, నర్సయ్య, అరుణ, నర్సమ్మ, విజయ, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 'అహం బ్రహ్మాస్మి' లాంటి ఆధ్యాత్మిక లఘు చిత్రాలు మరిన్ని రావాలి

**- రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్**



గోదావరిఖని, 18 ఫిబ్రవరి : (ప్రజా కలం ప్రతినిధి) అహం బ్రహ్మాస్మి లాంటి ఆధ్యాత్మిక లఘు చిత్రాలు మరిన్ని రావాలి అని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు.. ఈమేరకు సోమవారం అర్ధరాత్రి గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జరిగిన కార్యక్రమంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి నిర్మాత గా వ్యవహరించిన అహం బ్రహ్మాస్మి లఘుచిత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నిర్మాత జనగామ తిరుపతి, దర్శకుడు దూబాసి రాకేష్, నటి నటులను సాంకేతిక నిపునులను అభినందించారు. ఈచిత్రాన్ని అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలిఅని కోరారు. ఈ సందర్భంగా ఈచిత్రం విజయవంతం కావాలి అని దేవాలయాలలో వేద పండితులు బ్రహ్మ రాంపెల్లి వామన శర్మ, వాణమామలై రామాచార్యులు, పాపిట్ల రాజనరేంద్ర శర్మ ల చేత ప్రత్యేక పూజలు చేపించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పూజారులు వాణమామలై రామాచారి, అట్లూరి శ్రావణ్, కాంగ్రెస్ నాయకులు అసిఫ్ పాష, ఈదునూరి మల్లేష్, ఫకృద్దీన్, జనగామ క్రాంతి,అస్రఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు

పెద్దపల్లి,ఫిబ్రవరి18:(ప్రజాకాలం జిల్లాప్రతినిధి) పెద్దపల్లి మండలం బొంపల్లికి చెందిన వివాహిత చంటి మంజులను అదే గ్రామానికి చెందిన అరికిల్ల సందీప్ అనే వ్యక్తి వేధింపులకు గురిచేస్తున్నాడని బాధితురాలు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినందుకు బాధిత మహిళ భర్తను చంపుతానని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదే గ్రామానికి చెందిన కొంతమంది పెద్దలు,మాజీ ప్రజాప్రతినిధులు ఇరువురి మధ్య రాజీచేసే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం.

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ,
పాఠకుల విశేష ప్రజాదరణ పొందుతూ
విజయవంతంగా రెండు తెలుగు రాష్ట్రాలలో నడపబడుతున్న
'ప్రజాకలం' తెలుగు దినపత్రికకు
జర్నలిజంపై ఆసక్తి, తెలుగు భాష పట్ల అవగాహన కలిగి
వ్రాయడం, చదవడంతో పాటు ప్రస్తుత సమాజం పట్ల బాధ్యత
కలిగిన విలేకరులు అన్ని జిల్లాల నుండి బ్యూరో ఇన్‌చార్జ్‌లు, స్టాఫ్
రిపోర్టర్లు మండలాల వారిగా కావలెను.

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
తెలుగు దినపత్రిక

తెలంగాణలో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను



సంప్రదించాల్సిన నంబరు:
+91 95535 39999

ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారిగా ఇంఛార్జ్ కావలెను

# వరి పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి నరేష్

సిద్దిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి ఫిబ్రవరి 18.

రాయపోల్ మండల పరిధిలోని రాంసాగార్ గ్రామానికి చెందిన కొన్నింటి ప్రసాద్ యువరైతు వరి పోలాలను పరిశీలించిన రాయపోలు మండల వ్యవసాయ అధికారి నరేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు ప్రక్రియను పరిశీలించటం జరిగింది. కొన్ని



చౌడు భూమిలో వరి ఎర్రభారి వేసిన కర్ర వేసే నట్లు వుండి పొలం అంతా బుడ బూడగా వుండి వరి వేర్లు నల్లగా మారి భూమి లోపలి పోషకాలు తీసుకోకపోవటం వలన జింక్ మరియు ఇతర పోషకాల లోపాలు కనిపిస్తాయి. దీని నివారణకు 19.19.19 ఒక కేజీ ఎకరానికి, జింక్ సల్ఫేట్ 400-500 గ్రాములు ఎకరానికి రెండు సార్లు పిచికారి చేసి, పొలం బాగా నెర్రలు వచ్చే లాగా ఆరబెట్టాలి. ప్రస్తుతం యాసంగిలో జింక్ లోపాలు ఎక్కువ కనిపించే అవకాశం ఉందని జింక్ నివారణ కోసం జింక్ సల్ఫేట్ 2.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. అదే విధంగా ప్రస్తుతం గ్రామాలలో పంట నమోదు కార్యక్రమం వ్యవసాయ విస్తరణ అధికారులు చెయ్యటం జరుగుతుంది కావున రైతులు అందరు సహకరించి పంట నమోదులో సహకరించాలి అని మనవి. ఈ కార్యక్రమంలో రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రవీణ్, స్వర్ణలత, గణేష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

## మండల పశు వైద్యాధికారి డాక్టర్ సయ్యద్

సిద్దిపేట జిల్లా ప్రజాకలం ప్రతినిధి ఫిబ్రవరి 18.

గోపాలమిత్ర సేవలను ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు ఉపయోగించుకోవాలని మండల పశు వైద్య అధికారి డాక్టర్ సయ్యద్ రైతులకు అవగాహన కల్పించారు. రాయపోల్ మండల పరిధిలోని వీరనగర్ గ్రామంలో మంగళవారం పశుగణాభివృద్ధి సంఘం, పశుసంవర్ధక శాఖ వారు సంయుక్తంగా గోపాల మిత్రుల సహకారంతో జరిగిన ఉచిత పశు వైద్య శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 18-పశువులకు గర్వని విధారణ పరీక్షలు, 2-పశు వులకు గర్భధారణ టీకాలు, 2-పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు 16-పశువులకు సాధారణ చికిత్సలు, 26-దూడలకు నటల నివారణ మందులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి శ్రీనివాస్ షకీల్ వెటర్నరీ అసిస్టెంట్ ఓఎస్ బాలకృష్ణ, ఓఎస్ నరేష్, గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్, గోపాల మిత్రలు ఫయాజ్ వాజిద్, హర్షద్, పాడి రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన విహారయాత్రకు వెళ్లిన మోడల్ స్కూల్ విద్యార్థులు

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 18 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలో పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ 9,10 తరగతుల విద్యార్థులు మంగళవారం విజ్ఞాన విహారయాత్ర కు తరలి వెళ్లారు.




ఈ కార్యక్రమంలో భాగంగా బాసర సరస్వతి దేవాలయం, డిచ్పల్లి సారంగపూర్ రుద్రూర్ కృషి విజ్ఞాన కేంద్రాలను వారు సందర్శించారు. విహార యాత్రల వల్ల విద్యార్థులకు బాహ్య ప్రపంచానికి సంబంధించిన విజ్ఞానం కలుగుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గాంధీ, ఉపాధ్యాయులు రాజశేఖర్, బలవంతరావు, లక్ష్మణ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 18:

మెండోరా మండలంలోని వెల్కటూర్ గ్రామంలో మంగళ వారం ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందినట్లు ఎస్సై నారాయణ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ప్రకారం వ్యవసాయ భూమిని చదును చేయడానికి వెళ్లి మార్గ మధ్యలో ఒక సారిగా ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ కర్రె బోయిన శ్రీనివాస్ వయస్సు (27)అక్కడి అక్కడే మృతి చెందాడు. అతనికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారని తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

నిజామాబాద్, ఫిబ్రవరి 18:
(ప్రజా కలం ప్రతినిధి)

రానున్న వేసవి సీజన్ ను దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తుగానే ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ ఏ.శరత్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగునీటి సరఫరాకు అంతరాయం తలెత్తకుండా అంకితభావంతో పని చేయాలని, నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని హితవు పలికారు. మంగళవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి జిల్లాలో మంచి నీటి సరఫరా పరిస్థితిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత ఏడాది జిల్లాలో ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారని అధికారులను అభినందించారు. ఈ ఏడాది కూడా వేసవి సీజన్ ముగిసేంత వరకు అదే స్ఫూర్తితో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. ఏద్కైనా నివాస ప్రాంతంలో నీటి ఎద్దడి ఏర్పడే



అవకాశాలు ఉన్నట్లు గమనించిన వెంటనే, ముందస్తుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు.

బోరుబావుల మరమ్మతులు చేపట్టే మెకానిక్ కు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, బోరు చెడిపోయిందన్న సమాచారం అందిన వెంటనే గంటల వ్యవధిలోపు మరమ్మతులు పూర్తి చేయించి దాహార్తి సమస్య ఏర్పడకుండా సత్వరమే పనులు జరిపించాలన్నారు. తాగునీటి సరఫరాను మెరుగుపర్చేందుకు చేపడుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలన్నారు. ఎక్కడ్కైనా నీటి సమస్య ఏర్పడితే గ్రామ పంచాయతీలకు చెందిన ట్యాంకర్ల ద్వారా నీటిని అందించేలా ఏర్పాట్లు చేయాలని, అవసరమైతే పక్క జీ.పీకి చెందిన ట్యాంకర్ ను కూడా వినియోగించుకోవాలని సూచించారు.

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించేలా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారం వారం క్రమం తప్పకుండా మండలాల్లో పర్యటిస్తూ పర్యవేక్షణ జరిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ పట్టణాలతో పాటు ఆయా మండలాలకు తాగునీటిని అందించే జలాశయాల్లో సరిపడా నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఈ నేపథ్యంలో అన్ని మండలాల్లో ఎంపిడిఓలు, ఎంపిఓలతో కూడిన క్లస్టర్ బృందాలు నిరంతరం నీటి సరఫరాను పర్యవేక్షించేలా చూస్తామ న్నారు.

నీటి ఎద్దడి నెలకొనేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలలో ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటిని సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందిస్తామని జిల్లా ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు. జిల్లా వ్యాప్తంగా నీటి సరఫరా సజావుగానే జరుగుతోందని, వేసవి సీజన్లో ఎక్కడ్కైనా ఇబ్బందులు తలెత్తితే, తక్షణమే స్పందించి చర్యలు చేపట్టేవిధంగా అధికారులను, క్షేత్ర స్థాయిలో సిబ్బందిని అప్రమత్తంగా ఉంచుతామని అన్నారు. సమీక్షలో అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ముంబై పాఠశాలల్లో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు


ముంబై,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 18:

మహారాష్ట్ర ప్రభుత్వం, బి.ఎం.సి ఆదేశాల మేరకు ముంబై మహానగరంలోని మున్సిపల్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం మహారాష్ట్ర ఆరాధ్య దైవం ఛత్రపతి శివాజీ మహారాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రేపు బుధవారం శివాజీ జయంతి నిమిత్తంగా పాఠశాలకు సెలవు కావున ఒక రోజు ముందే మంగళవారం బైకళ్ళలోని మెఘ్రాజ్ సేథి మున్సిపల్ స్కూల్ ఆవరణంలో రాజే శివాజీ గారి 367వ జయంతి జర్పారు. ఆరంభంలో బీట్ ఆఫీసర్ శోభ జాంఘరే, బి.ఎం.సి "ఇ" వార్డుకు చెందిన అధికారి రాజేష్ పవార్ రాజే శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ పవార్ మాట్లాడుతూ అనాడు శివాజీ మహారాజ్ కత్తి బలంతో దేశంలో సంక్షేమ రాజ్యం నెల్కొల్పగా, నేడు మనం కలం బలంతో అందరి సంక్షేమ కోసం పాటుపడాలని హితబోధ చేశారు. విద్యార్థులు బాల శివాజీకి వేషధారణ వేసుకొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ మేరకు మహారాజ్ పై "పోవాడ" పద్యం పాడారు. వ్యాసాలు చదివారు. సభకు వ్యాఖ్యాతగా శంకర్ ఖాతాడే వ్యవరించారు. ఈ జన్మదిన వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ దయానంద్ గావ్డే, శిల్పా జాదవ్, సాజిద్ సార్, శివాజీ సార్, కోట శ్రీనివాస్, ఆనంద్ ముదిరాజ్, కూన మోహనరావు తదితర్లు పాల్గొన్నారు.

# కాలి బూడిదైన ఈత చెట్లను పరిశీలించిన గజ్వేల్ ఎక్సైజ్ ఎస్సై

గజ్వేల్: 18 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గుర్తుతెలియని వ్యక్తులు ఈత చెట్లను కాల్చడంతో మంగళవారం గజ్వేల్ మండలంలోని అహ్మదిపుర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో వైస్ ప్రెసిడెంట్ బోర్రనా సత్యనారాయణ గౌడ్, సభ్యులు కొత్తపల్లి వెంకటేష్ గౌడ్, కొత్తపల్లి బాల్ రాజు గౌడ్, కొత్తపల్లి బాలు గౌడ్, కొత్తపల్లి చిన్న వెంకట్ గౌడ్, గజ్వేల్ ఎక్సైజ్ సీఐ ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన గజ్వేల్ ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి ఈత చెట్లను దహనం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈత చెట్లను కాల్చిన వ్యక్తులు ఎవరైనా సరే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎక్సైజ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, మరియు గౌడ్ సంఘం సభ్యులు కొత్తపల్లి జగన్ గౌడ్, సిల్వరి అంజా గౌడ్ గౌడ్ , చిలవరి బాలరాం గౌడ్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు






# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో అంజిరెడ్డిని గెలిపించాలి

సిద్దిపేట జిల్లా ప్రజా కలం ప్రతినిధి ఫిబ్రవరి 18.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి అంజిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని దుబ్బాక అసెంబ్లీ ఇన్చార్జ్ ఎస్. ఎన్ చారి, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మంకిడి స్వామి అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ ల్లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపొందితే యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందన్నారు. ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్న వచ్చిందని, స్థానిక తెలంగాణలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వెంకట్ గౌడ్, రాజా గౌడ్, నాయకులు గజ్వేల్ రామచంద్రం, నీల చంద్రం, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు నర్సింలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీనర్జీ క్రాఫ్ బెస్ట్ అవార్డు అందుకున్న గోలి సంతోష్

గజ్వేల్:18 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ అధినేత ఫర్టిలైజర్స్ అసోసియేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ మంగళవారం హైదరాబాదులో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సీనర్జీ క్రాప్ కంపెనీ వారు నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ టెలివిజన్ యాంకర్ ఉదయభాను చేతుల మీదుగా సీనర్జీ క్రాప్ కంపెనీ వారి బెస్ట్ అవార్డు అందుకున్నారు, ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ, రైతులు బాగుంటే దేశం బాగుంటుందని, శ్రీ వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాప్ ద్వారా రైతులకు సినర్జీ కంపెనీ వారి ఉత్పత్తులు అందించడం జరుగుతుందని, లాభాపేక్ష లేకుండా రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అందులో భాగంగా సినర్జీ కంపెనీ వారు ఉమ్మడి మెదక్ జిల్లాలో బెస్ట్ సేల్ అవార్డు అందజేయడం జరిగిందని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు



# తాగు సాగు నీరు విద్యుత్ సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలి



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి18:

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎక్కడ కూడా తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి సూచించారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే, సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ మంచినీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు.

మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, రబీ పంటలకు సాగు జలాలు, సేద్యపు రంగంతో పాటు గృహ, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ, వేసవికాలం సమీపిస్తున్న దృష్ట్యా తాగునీటి సరఫరాను అనునిత్యం నిశితంగా పర్యవేక్షించాలని, ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. జలాశయాలలో నీటి నిల్వలు అందుబాటులో ఉన్నందున వేసవిలో నీటి ఎద్దడి నెలకొనకుండా, లీకేజీలకు తావులేకుండా మంచినీటి సరఫరా వ్యవస్థను పటిష్టపర్చాలని సూచించారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ 18005994007 ద్వారా కూడా ప్రజలు తాగునీటి సమస్య గురించి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏర్పడే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి క్రమం తప్పకుండా సమాచారం సేకరించాలని కలెక్టర్లకు సూచించారు.

అన్ని పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలకు మిషన్ భగీరథ జలాలను సరఫరా చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానికంగా అందుబాటులో ఉన్న జల వనరులను వేసవి సీజన్ చివరలో వినియోగించుకునేందుకు వీలుంటుందని అన్నారు. పట్టణాలలో ఏర్పడిన నూతన కాలనీలు, చివరి ఆవాస ప్రాంతాలలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. అదేవిధంగా రబీ పంటలు చేతికందే వరకు సాగు నీటి వసతి కల్పించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు.

తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ సాగర్ ప్రాజెక్టు ద్వారా ఆయా జిల్లాలలోని నిర్దేశిత ఆయకట్టుకు ఇప్పటివరకు ఎన్ని తడులు నీటిని అందించారు, ఇంకా ఎన్ని తడులు అందిస్తారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాగునీటి అక్రమ వినియోగాన్ని నిలువరించేందుకు వీలుగా పోలీసు, రెవెన్యూ అధికారులతో సమన్వయము పెంపొందించుకుని కాల్వల వెంబడి నిఘా ఉంచాలని, తద్వారా చివరి ఆయకట్టు వరకు సాగు జలాలు అందేలా కృషి చేయాలన్నారు.

సాగు, తాగునీటి పథకాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న మార్చి, ఏప్రిల్, మే మాసాలలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశాలు ఉన్నందున ముందస్తుగానే ప్రణాళికలు రూపొందించుకుని వ్యవసాయానికి, గృహావసరాలకు, పరిశ్రమలకు కోతలు లేకుండా నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలని సూచించారు. రాష్ట్ర అవసరాలకు సరిపడా విద్యుత్ ఉత్పాదకత ఉన్నందున, సరఫరా లోపాలను సవరించుకుని ఆయా రంగాలకు కోతలు లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలన్నారు.

రాష్ట్రంలో ఎక్కడైనా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. కాగా, సాగుకు యోగ్యమైన వ్యవసాయ భూమి కలిగి పంటలు పండిస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా కింద ఆర్థిక తోడ్పాటును అందించేందుకు చొరవ చూపాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన గ్రామ సభలు, ఇతరత్రా మార్గాల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను సత్వరమే పూర్తిచేసి, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ అయ్యేలా వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయించాలని సూచించారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పక్కాగా మెనూ అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎక్కడ కూడా తాగునీరు, సాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి సూచించారు. ఎక్కడైనా సమస్య ఉత్పన్నమైతే, సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ మంచినీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళిక, రబీ పంటలకు సాగు జలాలు, సేద్యపు రంగంతో పాటు గృహ, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ, వేసవికాలం సమీపిస్తున్న దృష్ట్యా తాగునీటి సరఫరాను అనునిత్యం నిశితంగా పర్యవేక్షించాలని, ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. జలాశయాలలో నీటి నిల్వలు అందుబాటులో ఉన్నందున వేసవిలో నీటి ఎద్దడి నెలకొనకుండా, లీకేజీలకు తావులేకుండా మంచినీటి సరఫరా వ్యవస్థను పటిష్టపర్చాలని సూచించారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ 18005994007 ద్వారా కూడా ప్రజలు తాగునీటి సమస్య గురించి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఏర్పడే ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి క్రమం తప్పకుండా సమాచారం సేకరించాలని కలెక్టర్లకు సూచించారు. అన్ని పట్టణాలు, గ్రామీణ ప్రాంతాలకు మిషన్ భగీరథ జలాలను సరఫరా చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, స్థానికంగా అందుబాటులో ఉన్న జల వనరులను వేసవి సీజన్ చివరలో వినియోగించుకునేందుకు వీలుంటుందని అన్నారు. పట్టణాలలో ఏర్పడిన నూతన కాలనీలు, చివరి ఆవాస ప్రాంతాలలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు. అదేవిధంగా రబీ పంటలు చేతికందే వరకు సాగు నీటి వసతి కల్పించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ సాగర్ ప్రాజెక్టు ద్వారా ఆయా జిల్లాలలోని నిర్దేశిత ఆయకట్టుకు ఇప్పటివరకు ఎన్ని తడులు నీటిని అందించారు, ఇంకా ఎన్ని తడులు అందిస్తారని వివరాలను అడిగి తెలుసుకున్నారు. సాగునీటి అక్రమ వినియోగాన్ని నిలువరించేందుకు వీలుగా పోలీసు, రెవెన్యూ అధికారులతో సమన్వయము పెంపొందించుకుని కాల్వల వెంబడి నిఘా ఉంచాలని, తద్వారా చివరి ఆయకట్టు వరకు సాగు జలాలు అందేలా కృషి చేయాలన్నారు. సాగు, తాగునీటి పథకాలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న మార్చి, ఏప్రిల్, మే మాసాలలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశాలు ఉన్నందున ముందస్తుగానే ప్రణాళికలు రూపొందించుకుని వ్యవసాయానికి, గృహావసరాలకు, పరిశ్రమలకు కోతలు లేకుండా నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలని సూచించారు. రాష్ట్ర అవసరాలకు సరిపడా విద్యుత్ ఉత్పాదకత ఉన్నందున, సరఫరా లోపాలను సవరించుకుని ఆయా రంగాలకు కోతలు లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. కాగా, సాగుకు యోగ్యమైన వ్యవసాయ భూమి కలిగి పంటలు పండిస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా కింద ఆర్థిక తోడ్పాటును అందించేందుకు చొరవ చూపాలన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన గ్రామ సభలు, ఇతరత్రా మార్గాల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను సత్వరమే పూర్తిచేసి, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ అయ్యేలా వివరాలను ఆన్లైన్ లో నమోదు చేయించాలని సూచించారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, పక్కాగా మెనూ అమలయ్యేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





## రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీల్లో సత్తా చాటిన సిద్దిపేట జిల్లా క్రీడాకారులు.

గజ్వేల్ నియోజకవర్గం: 18 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి)

హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించిన 8వ రాష్ట్ర తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలో సిద్దిపేట జిల్లా క్రీడాకారులు పథకాల పంట పండించారు. అందులో ఒకటి గోల్డ్ మెడల్, ఒకటి సిల్వర్ మెడల్, ఎనిమిది బ్రోంజ్ మెడల్ పథకాలు సాధించారని జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామ్మోహన్ రెడ్డి, మాస్టర్ స్వామి తెలపడం జరిగింది. గోల్డ్ మెడల్ సాధించిన తోట శాన్వి, సిల్వర్ మెడల్ సాధించిన తోట శ్రీ హర్ష,బ్రోంజ్ మెడల్ సాధించిన ద్యుతి రెడ్డి, యువన్ రెడ్డి,హనియా, తన్వి హేమచంద్ర పథకాలు సాధించారు. క్రీడాకారులందరికి సిద్దిపేట జిల్లా అసోసియేషన్ తరపున అధ్యక్షులు రాంమోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు మాస్టర్ స్వామి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ఓంశాంతి బ్రహ్మకుమారీస్ 89వ.అవతరణ, శివజయంతి ఉత్సోవాలు.....

బాలానగర్ ఫిబ్రవరి 18: బాలానగర డివిజన్ పరిధిలోని వినాయక నగర్ లో ఓంశాంతి బ్రహ్మకుమారీస్ వారి ఆధ్వర్యంలో 89వ.అవతరణ, శివజయంతి ఉత్సోవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి విచ్చేసి ఓంశాంతి జెండా ఎగురవేసి సభ్యులతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.... మెడిటేషన్ తో ఆలోచనల్లో స్పష్టత ఏర్పడుతూ జీవశక్తిని పెంచి భావోద్వేగాలకు చలించకుండా మరింత ఆనందంగా ఉండేలా చేస్తుందని తెలిపారు. అలాగే బ్రహ్మకుమారీస్ సంస్థ వారు శివరాత్రి సందర్భంగా ప్రతియేటా ఇటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తునందుకు వారికి అభినందనీయం అని తెలుపుతు నావంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుంది కార్పొరేటర్ ఆవుల తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ కుటుంబసభ్యులు బీకే సరోజ దీదీజీ చీఫ్ హెడ్ ఎస్ ఆర్ నగర్,బీకే జ్యోతి సిస్టర్ వినాయక నగర్ ఇంచార్జి,బీకే మాధవీ బాలానగర్ బ్రాంచ్ ఇంచార్జి తో పాటు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి , సంఘం సభ్యులు పాల్గొన్నారు .



## 40ఏళ్ల ప్రజా జీవితం - 30ఏళ్ళ సామాజిక ఉద్యమం

# జాతికి అంకితం చేసిన తెలంగాణ బాపూజీ

### -పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు....

### -ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు, యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ....

హైదరాబాద్, ఫిబ్రవరి 18 (ప్రజా కలం ప్రతినిధి)

ఎస్. సి వర్గీకరణ సాధకుడు ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ను కలసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పియస్ రాష్ట్ర నేత యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ.ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ కి ఇటీవల ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించిన సందర్భంగా ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా నేతలు హైదరాబాద్ లో కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ.....ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ప్రజాసేవకు పద్మశ్రీ వరించిందని నలభై ఏళ్ల ప్రజా జీవితం – ముప్పై ఏళ్ళ సామాజిక ఉద్యమం.అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పిన నేత..ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త...వికలాంగుల పెన్షన్ల ప్రదాత వృద్ధులు, వితంతువుల బతుకులకు దిక్కై తెలంగాణ అమరుల కుటుంబాల భరోసై.. తెల్ల రేషన్ కార్డుదారుల అన్నం మెతుకై.. ఆడ బిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన నాయకుడు మంద కృష్ణ మాదిగ అని..... ముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మంద కృష్ణ మాదిగకి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలుతెలియజేయడం జరుగుతుంది అని అన్నారు.ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని,నలభై ఏళ్ల ప్రజా జీవితాన్ని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవ చేసిన మంద కృష్ణ మాదిగని గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు చేస్తున్నామని ...ఇది మాదిగలకు , అణగారిన సమాజాన్ని పులకరింపజేసిన ఘట్టమని




అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,యం యస్ పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,దుబ్బ దానయ్య మాదిగ,ఇటుకల దేవేందర్ మాదిగ, గోపాల్ దాస్ యాదగిరి మాదిగ, మైలారం రామకృష్ణ మాదిగ, సోలిపేట రామకృష్ణ మాదిగ, జెర్రీపోతుల కరుణాకర్ మాదిగ, సుంచు ప్రేమ్ మాదిగ, ఆకారపు లక్ష్మీ నారాయణ మాదిగ, వద్దిగళ్ల రాజు మాదిగ, కోళ్ల జహంగీర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఫ్లెక్సీలు తీస్తే తీయండి... నా ఫ్లెక్సీలు మాత్రం తియ్యకండి ప్లీజ్

### ఎమ్మెల్యే ధోరణి.... కాంగ్రెస్ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం యుగంధర్ రెడ్డి.



బాలానగర్ ఫిబ్రవరి18: బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఫ్లెక్సీలను తీస్తే తీయండి కానీ ఈనెల 19న తన జన్మదినం సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసే ఫ్లెక్సీలను మాత్రం తియ్యొద్దని దయచేసి ప్రాధేయపడుతున్నానని చెప్పకనే చెబుతున్నడు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ ఎద్దేవా చేశాడు. ఫ్లెక్సీల తొలగింపు విషయంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేస్తూ, పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న అధికారులను ఒక ఎమ్మెల్యేగా ఉండి నోటికి వచ్చినట్లు తిట్టడం ఎంతవరకు సమంజసమని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు వాళ్ళ విధులు నిర్వహించనీయకుండా ఎమ్మెల్యే బెదిరిస్తున్నారని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి... ఫ్లెక్సీల తొలగింపుకు సంబంధం లేద. ఫ్లెక్సీల కు సంబంధించిన చట్టం గురించి బిఆర్ఎస్ ప్రభుత్వమే గత పదేళ్లలో ఒక్కటి కూడా ఉండకుండా తిగించిందని చెబుతున్న ఎమ్మెల్యే, మరి ఇప్పుడు ఫ్లెక్సీల తొలగింపుకు వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు. కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ పార్టీని తిట్టడమే పనిగా పెట్టుకున్నాడని తీవ్రంగా విమర్శించారు. కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓపిక కోల్పోతున్నాడు ఆయన అన్నారు.



# సిపిఐ వేసిన బస్తీలో ఉన్నంతకాలం సత్తయ్య గుర్తుండిపోతారు.

## -సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

సిపిఐ కుత్బుల్లాపూర్ మాజీ మండల కార్యదర్శి గిరి నగర్, జగద్గిరిగుట్ట, గూడెన్ మెట్, మక్దుం నగర్, లెనిన్ నగర్, రావి నారాయణరెడ్డి నగర్ లాంటి అనేక బస్తీలను నిర్మించిన కామ్రేడ్ సత్తయ్య ఏడవ వర్ధంతినిస గుబురు గుట్టలో ఉన్న వారి స్మారక స్థూపం వద్ద నిర్వహించారు. ఈకార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ నరసయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ యేసు రత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ పాల్గొని సత్తయ్య ఆటో యూనియన్ నుంచి మొదలుకొని పొట్లూరు నాగేశ్వరరావు చేత సిపిఐ పార్టీ నాయకత్వం 1970లో ఆ కామ్రేడ్ సత్తయ్య సిపిఐ పిలుపునిచ్చిన భూ పోరాటం కార్యక్రమానికి నాయకత్వం వహించి వేలాది ఎకరాలను పేద ప్రజలకు పంచిన చరిత్ర కామ్రేడ్ సత్తయ్యకి దక్కుతుందని, కామ్రేడ్ సత్తయ్య, కామ్రేడ్ నాగయ్యలు కలిసి ఎన్నో బస్తీలు నిర్మించారని వారి నిస్వార్థ పోరాట ఫలితమే నేడు వేలాదిమంది ఇక్కడ నివసించడానికి కారణమైందని కావున ప్రతి ఒక్కరూ వారు చేసిన సేవలను ప్రజలకు తెలిపారు. వారిని ప్రజల్లో చిరస్థాయిగా నిలబెట్టడానికి ప్రయత్నం చేయాలని కార్యకర్తలను కోరారు. కామ్రేడ్ నాగయ్య కామ్రేడ్ సత్తయ్యలు అనేక పోరాటాలు చేసి ఎన్నో ఎకరాలు పంచినప్పటికీ వారి సొంతానికి ఎదగలేదని అది సిపిఐ పార్టీ ఇచ్చిన స్ఫూర్తి అని, ఆస్ఫూర్తితోనే నేటి కార్యకర్తలు పనిచేయాలని డబ్బు, పదవి ఇవేవీ శాశ్వతం కాదని ప్రజలకు చేసే సేవనే శాశ్వతం అని గుర్తుపెట్టుకుని రాజకీయాలు చేయాలని సూచించారు. వారి సహచరులు బాల్నర్సయ్య, నరసయ్య వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్, మండల సహాయ కార్యదర్శి దుర్గయ్య, డిహెచ్ పిఎస్ నాయకులు రాములు కూడా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ నాయకత్వం వహించారు. ఈకార్యక్రమంలో శాఖ కార్యదర్శి యాకూబ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, మల్లేష్, శ్రీ మల్లయ్య, ఖాదర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేకేవైని నేషనల్ హైవే గా మార్చేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలి

## - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు వినతి

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 18 (ప్రజా కలం ప్రతినిధి) :

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో చేపట్టబోయే కేకేవై (కామారెడ్డి కరీంనగర్ ఎల్లారెడ్డి) రహదారిని నేషనల్ హైవేగా పరిగణించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ మంగళవారం



స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ రోడ్డు నిర్మాణంలో స్థానిక రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మంత్రి కి ఆయన వివరించారు. కామారెడ్డి జిల్లా కేంద్రం నుండి ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రం వరకు తాడ్వాయి, లింగంపేట్ మీదుగా ఉన్న రోడ్డు నాలుగు లైన్ల రహదారిగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన విషయం విధితమే. ఈ క్రమంలో సదరు రోడ్డును నేషనల్ హైవేగా పరిగణించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్

మల్కాజిగిరి,ఫిబ్రవరి19,(ప్రజా కలం ప్రతినిధి) ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధి లోని వసంతపురి




కాలనీలో 10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం స్థానిక కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముత్తు శ్రీనివాసన్,వెంకటేష్, సంతోష్,కిషోర్,శోభారాణి, యాదమ్మ,సోమయ్య,రాము, శిరీష,యాదగిరి,శకుంతల, రోస్ మేరీ,రెడ్డి,భాగ్యమ్మ, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

కూకట్ పల్లి, ఫిబ్రవరి 18, ప్రజా కలం ప్రతినిధి:

కూకట్ పల్లి నియోజక వర్గం మూసాపేట్ లో నివాసం ఉండే రమేష్ గుప్త భార్య భూసాని శ్రావణి (36) కి ప్రసూతి సమయంలో ఎర్రమంజిల్ లోని ఏఐజి హాస్పటల్ లో చిన్నప్రేగుకి చికిత్స చేయడం జరిగింది. చికిత్స అనంతరం వారు కూకట్ పల్లి లోని జీవీఆర్ కార్యాలయంలో సంప్రదించగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి దరఖాస్తు చేయడం జరిగింది. వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారికీ రెండు చెక్కులు 54 500,(21000o33500) రూపాయలు మంజూరు అయినవి. ఈ చెక్కులను బండి రమేష్ మరియు జీవీఆర్ రమేష్ గుప్త కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ మరియు గొట్టిముక్కల వేంకటేశ్వర రావు (జీవీఆర్) లకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# సిపిఎం జిల్లా స్థాయి క్యాడర్ క్లాసులను జయప్రదం చేయండి

## - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

భూదాన్ పోచంపల్లి ఫిబ్రవరి 18,( ప్రజా కలం ప్రతినిధి)

మార్చి 1, 2 తేదీల్లో భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు నిచ్చినారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో పిల్లాయిపల్లి గ్రామ శాఖ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ప్రధానంగా రైతాంగానికి రుణమాఫీ ప్రకటించి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇంకా 40 శాతం మంది రైతాంగానికి రుణమాఫీ కాలేదని అన్నారు.

రైతు భరోసా కూడా నేటికి అందరికీ అందలేదని రైతు భరోసా విషయంలో ఇంకా ఒక స్పష్టమైన వైఖరి కూడా ప్రభుత్వం దగ్గర లేదని అన్నారు. మరోపక్క గౌరెల్లి నుండి భద్రాచలం వరకు నిర్మాణం చేస్తున్న రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ రేటు ఇచ్చే విషయంలో ప్రభుత్వం తమ అభిప్రాయం తెలియజేయాలని అన్నారు. మార్చి ఒకటి, రెండు తేదీలలో పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను సిపిఎం ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బి. వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య గారలు బోధిస్తారని ఈ క్లాసులో సందర్భంగా మార్చి ఒకటో తేదీన సాయంత్రం



పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొంటున్నారని ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని, క్లాసులకు తగిన సహకారం అందించాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, మండల కార్యదర్శివర్గ సభ్యురాలు అందెల జ్యోతి, గ్రామ సభ్యులు పగిళ్ల లావణ్య, పగిళ్ల గంగారెడ్డి, పగిళ్ల మల్లారెడ్డి, అశోక్, బాతుక బిక్షపతి, కాగు నర్సింహ, కంజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత కు 'సైన్స్ ఫెయిర్ ' అద్దంపడుతుంది

## - కృష్ణవేణి హై స్కూల్ లో సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన డిఎస్పి శ్రీనివాసులు

## - ఆకట్టుకున్న విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్







ఎల్లారెడ్డి ఫిబ్రవరి 18 ప్రజా కలం ప్రతినిధి :

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత కు 'సైన్స్ ఫెయిర్' అద్దం పడుతుందని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పట్టణంలోని కృష్ణవేణి హైస్కూల్లో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ 2025 ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముందుగా విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి వాటికి సంబంధించిన పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు అనర్గళంగా ఇంగ్లీష్ భాషలో డిఎస్పి, ఇతర ముఖ్య అతిథులకు తమ ప్రయోగాల వివరాలను తెలపడంతో వారిని వారు అభినందించారు. అనంతరం డిఎస్పి శ్రీనివాసులు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలికి తీయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటి బాలలే రేపటి బావి భారత పౌరులని, వారిని ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి సైన్స్ ఫెయిర్ నిర్వహించడం నిజంగా అభినందనీయం అన్నారు. సైన్స్ ఫెయిర్ నిర్వహించిన కృష్ణవేణి పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ కుమార్ తో పాటు అధ్యాపకులను ఆయన అభినందించారు. తమ చిన్నప్పుడు ఇలాంటి ఉత్తమమైన విద్య అవకాశాలు ఉండేవి కావని కానీ ఇప్పుడు నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండడం వారి అదృష్టం అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలతో చదువుకొని భవిష్యత్తులో స్థిరపడాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆర్డీవో మన్నె ప్రభాకర్ కూడా సైన్స్ ఫెయిర్ ను సందర్శించి విద్యార్థుల ఏర్పాటుచేసిన ప్రయోగాలను అడిగి తెలుసుకున్నారు. ప్రయోగాలను అద్భుతంగా వివరించిన విద్యార్థులను ఆయన అభినందించారు. కృష్ణవేణి పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ను పట్టణంలోని మోడల్ స్కూల్, గిరిజన బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులతో పాటు పలు పాఠశాలల విద్యార్థులు సందర్శించారు. అంతకుముందు పాఠశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, బొజ్జ శివకుమార్, మోటుకూరి ప్రభాకర్ లు డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్ఐ మహేష్ లను పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ మహేందర్ కుమార్, మండల విద్యాధికారి వెంకటేశం, ఎస్సై మహేష్, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు దుర్గయ్య, సునందిత, సఫూర, శోభ, ప్రమీల, రజిత, బాగ్య, మమత, సుబియా, తబస్సుం, వసంత, జకియా, స్వాతి, సమీర, స్వప్న, రాజకుమారి, రమ్య, శ్రీవాణి, ప్రకేష్, ఆదర్శ్, కవిత, మౌనిక, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత ఆత్మగౌరవ పతాక భాగ్యరెడ్డి వర్మ.

## - బిడిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి- బిడిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

గజ్వేల్:18 ఫిబ్రవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

మహాత్మాగాంధీ, అంబేద్కర్‌ల కంటే ముందే అస్పృశ్యత నివారణకై, అణగారిన వర్గాల హక్కులకై గళమెత్తిన గొంతుక, దళితుల ఆత్మగౌరవానికి ప్రతీక, అది హిందూ ఉద్యమ నిర్మాత, విద్యాప్రదాత, దీనజన బాంధవుడు, సంఘసంస్కర్త, నిమ్న జాతి జీవన వికాస భాగ్యరేఖ, తెలంగాణ గడ్డపై ఉదయించిన భాగ్యోదయం మన మాదరి వేంకట భాగ్యరెడ్డి వర్మ గారి 86 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నాడు గజ్వేల్ అంబేద్కర్ భవన్ లో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు అధ్వర్యంలో అయన ప్రతిమకు పూలతో ఘనంగా నివాళ్ళులర్పించి అయన సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి,వేణు మాట్లాడుతూ భాగ్యరెడ్డివర్మ 1888 మే 22న దళిత నిరుపేద కుటుంబంలో పుట్టిన భాగ్యరెడ్డి వర్మకు తల్లిదండ్రులు పెట్టిన పేరు మాదరి వేంకట భాగయ్య. అయితే దళితులు ఈ దేశ మూలవాసులని, వారే మొదటి పాలకుడు అనే అర్థాన్ని సూచించేందుకే రెడ్డి పదాన్ని వారి కులగురువైన భాగయ్యకు రెడ్డి పదాన్ని చేర్చి 'భాగ్యరెడ్డి గా మార్చారు. తదనంతర కాలంలో హిందూ సమాజానికి భాగ్యరెడ్డివర్మ చేసిన సేవకు ఆర్య సమాజం ఆయనకు వర్మ అనే బిరుదును ప్రదానం చేసింది. భాగ్యరెడ్డి ప్రాథమిక విద్య చదువుతున్న సమయంలో తండ్రి మరణించడంతో ఒక బారిష్టర్ దగ్గర ఇంట్లో పనికి చేరాడు. అక్కడి న్యాయవాది సహకారంతో చదవడం, రాయడం నేర్చుకున్నారు. ఆ న్యాయవాదిని కలవడానికి వచ్చిన ప్రముఖులతో మాట్లాడుతూ ఈయన ఎన్నో కొత్త విషయాలు నేర్చుకునేవాడు. ఆ ఇంటికి వచ్చిన అన్ని పత్రికలను చదివేవాడు. ఈ క్రమంలో ఆయనకు శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం స్థాపకుల్లో ఒకరైన రావిచెట్టు రంగారావుతో పరిచయం కలిగింది. ఆయన ప్రోత్సాహంతో వర్మ ఎన్నో పుస్తకాలు చదివి విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవడంతో పాటు ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషలు నేర్చుకున్నాడు. ఆయనపై బ్రహ్మసమాజంతో పాటు బుద్ధిజం ప్రభావం కూడా ఉండేది అందుకే ఆయన కుమారుడికి గౌతమ్ పేరు పెట్టారు. తరువాత కొంతకాలం ఒక ఎలక్ట్రికల్ కంపెనీలో, ఆ తరువాత నిజాం ప్రభుత్వ విద్యుత్ శాఖ ఉద్యోగంలో చేరాడు.స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో లండన్‌లో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి



నిమ్నజాతి తరఫున ప్రతినిధిగా అంబేద్కర్ పేరును సూచించినవాడు. అలాగే ఆది హిందువులు తమ గొడవలు, సమస్యలు తామే పరిష్కరించుకునే విధంగా మొహల్లా (బస్తీ) పంచాయితీలను నడిపేవాడు. అవి ఎన్నో వివాదాలను పరిష్కరించాయి. ఆయన కృషి ఫలితంగానే నాటి నిజాం ప్రభుత్వం 1931లో హైదరాబాదు సంస్థానంలో చేపట్టిన జనాభా లెక్కల్లో 'అంటరాని' వర్గాల వారిని ఆది హిందువులుగా నమోదు చేసింది. భాగ్యరెడ్డివర్మ ఆంధ్ర మహాసభ, ఆది హిందూ మహాసభ, అఖిల భారత 'అంటరాని' వర్గాల సభ వంటి సంస్థలు జాతీయ స్థాయిలో నిర్వహించిన అనేక సభలలో పాల్గొని తన జీవిత కాలంలో సుమారు 3,348 ఉపన్యాసాలు ఇచ్చాడు.దళిత జనోద్ధరణకై, వారి హక్కుల సాధనకై, హిందూ సమాజ పరిరక్షణకై జీవిత చరమాంకం వరకు పోరాడి ఎందరికో మార్గదర్శకుడుగా నిలిచిన మన భాగ్యనగరపు భాగ్య రత్నం భాగ్యరెడ్డివర్మ క్షయ వ్యాధితో 1939 ఫిబ్రవరి 18న మరణించాడన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ నియోజకవర్గ నాయకులు మాసన్ పల్లి మైసయ్య, శ్రావణ్, లింగం,శేఖర్,అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com